VISALAANDHRA Phone 6376

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 250] విజయవాడ 21—12—1967 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44.00	...	రు. 51.00
6 నెలలకు	రు. 22.00	...	రు. 25.50
3 నెలలకు	రు. 11.25	...	రు. 12.75
నెలకు	రు. 3.75	...	రు. 4.25

జంటనగరాల్లో నిషేధాజ్ఞల ఉపసంహరణ

హైదరాబాద్, డిసెంబరు 20

విద్యార్థుల [illegible] కారణంగా జంటనగరాల్లో [illegible] నుంచి కొనసాగింప బడుతున్న నిషేధాజ్ఞలు ఉపసంహరించ బడినట్లు పట్టణపోలీసు కమిషనర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

కలకత్తాలో విద్యార్థులపైన, పాత్రికేయులపైన పోలీసు జులుం

శాసనోల్లంఘనోద్యమం సందర్భంగా పశ్చిమబెంగాల్ అంతటా 672 మంది అరెస్టు

31 పర్యాయాలు బాష్పవాయు ప్రయోగం; కాల్పుల్లో ఒకరికి గాయాలు

కలకత్తా డిసెంబర్ 20

ఘోష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెంగాల్ ఐక్యసంఘటన నిర్వహిస్తున్న శాసనోల్లంఘనోద్యమం సందర్భంగా నేడు 3 వ రోజు కలకత్తాలో అనేక సందర్భాల్లో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి జరిపారు 3 రౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు ఒక పర్యాయం కాల్పులు జరిపారు కలకత్తాలో 122 మంది మిగతా జిల్లాల్లో 550 మందికి పైగా నిర్బంధింపబడ్డారు పాత్రికేయులపై అకారణంగా అమానుషంగా దాడి జరిపి 30 మందిని గాయపరిచారు

కలకత్తానగరంలోనూ పరిసర ప్రాంతాలలో వున్న 12 విద్యార్థి యూనియన్‌లు యీ ప్రదర్శనను నిర్వహించాయి.

విద్యార్థి వలంటీర్లు ఈరోజు [illegible] పోలీసుల వలయాన్ని ఛేదించుకొని ధైర్యంగా ప్రదర్శన జరిపారు

నగరంలోని పలు ప్రాంతాలనుండి [illegible] జరుపుకుంటూ వచ్చిన విద్యార్థులు ఎస్ప్లనేడ్ జంక్షన్‌లో చేరి. ఊరేగింపుగా [illegible] రాజభవన్‌కు చేరారు.

వెంటనే పోలీసులు వారిపైబడి లాఠీచార్జి చేశారు. అనేకమంది గాయపడ్డారు.

ఎస్ప్లనేడ్ వద్ద లాఠీచార్జి బాష్పవాయు ప్రయోగించిన తర్వాత పోలీసులు ధర్మతల వీధి, చౌరంగీరోడ్, మాన్యుమెంటు మైదానం గుండా విద్యార్థులను తరిమి తరిమి కొట్టారు. ఈ ప్రాంతాలలో దుకాణాలు మూసివేయబడినాయి.

[illegible] పోలీసులు విద్యార్థులను హింసించారు.

తూర్పు కలకత్తాలోని ఎస్ప్లనేడ్ ప్రాంతంలో ఒక విద్యార్థినితో సహా మొత్తం 48 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

ఐక్యసంఘటన కార్యక్రమం ప్రకారం నేడు శాసనోల్లంఘనోద్యమంలో విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

నేడు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో 8 మంది విద్యార్థులు 30 మంది పాత్రికేయులు గాయపడ్డారు.

నేడు అరెస్టయిన వారిలో శ్రీ [illegible] ఘోష్ (ఫార్వర్డ్‌బ్లాక్ యం. ఎల్. ఎ.) మరి కొంతమంది నాయకులు కూడా వున్నారు.

పోలీసు కాల్పుల ఫలితంగా ఒకరు గాయపడ్డారని తెలియవచ్చింది.

కలకత్తాలో ప్రదర్శకులు 3 [illegible] కార్లను, ఒక [illegible], జీపును [illegible] తగలబెట్టారని ప్రభుత్వ [illegible] ఫలితంగా అగ్ని [illegible] అవి పూర్తిగా దగ్ధమయిందని పోలీసుల కథనం

పాత్రికేయులపై దాడి

ఎస్ప్లనేడ్ ప్రాంతంలో వార్తలను సేకరిస్తున్న 30 మంది పత్రికా ఫోటోగ్రాఫర్లపై పోలీసులు చేయిచేసుకున్నారని భారతీయ పాత్రికేయుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ నిర్మల్ ఘోష్ నేడు చెప్పారు.

వారిని [illegible] ఆసుపత్రికి [illegible]

పాత్రికేయులపై పోలీసులు జరిపిన [illegible] లాఠీచార్జిని తీవ్రంగా [illegible] శ్రీ నిర్మల్ ఘోష్ కలకత్తా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ అమియాభాన్ [illegible]

(మిగతా 6 వ పేజీలో)

2,204 మంది ఒరిస్సా ప్రభుత్వోద్యోగుల తొలగింపు

సామాజికాభివృద్ధి శాఖ

భువనేశ్వర్ డిసెంబరు 20

ఒరిస్సా ప్రభుత్వం పొదుపు చర్యగా సామాజికాభివృద్ధి దాఖలలోని 2,204 మంది మూడవ నల్గవ తరగతి ఉద్యోగులను రిట్రెంచ్ చేయటానికి నిశ్చయించింది

ఈ విషయాన్ని నేడు ఒరిస్సా శాసనసభలో సామాజికాభివృద్ధి, పంచాయితీరాజ్‌ల ఉపమంత్రి శ్రీ [illegible] సింగ్‌దేవ్ తెలియజేశారు. ఈ రిట్రెంచ్‌మెంటు మూలంగా ఏటా 50 లక్షల రూపాయలు పొదుపు చేయబడతాయని ఆయన పేర్కొన్నారు.

సామాజికాభివృద్ధి శాఖ ఏటా 4½ కోట్లు ఖర్చు కాగలదని అంచనావేయబడింది ఆయన అన్నారు.

రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులు వారికి మరొకచోట ఉద్యోగాలు ఏర్పాటు చేసేంతవరకూ [illegible] పొందగలరని ఆయన పేర్కొన్నారు.

చట్టవ్యతిరేక చర్యల నిరోధక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

బిల్లుకు నిరసనగా ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ డిసెంబరు 20

చట్టవ్యతిరేక చర్యల నిరోధక బిల్లును నేడు లోక్‌సభ 117-1 ఓట్లతో ఆమోదించింది ఈ బిల్లుకు నిరసనగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు, యస్ యస్ పి. డి యం కె సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యులు ఓటింగుకు ముందుగా వాకౌట్ చేశారు. జనసంఘ్ స్వతంత్ర పార్టీల సభ్యులు సభలోనేవుండి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చేశారు

ఈ బిల్లుకు వ్యతిరేకంగా [illegible] చేసిన విమర్శకు హోంమంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ "అసాధారణ పరిస్థితుల" మాత్రమే ఈ బిల్లును [illegible] "అసాధారణ అధికారాలనువినియోగిస్తాము" చవాన్ హామీ ఇచ్చారు.

కాంగ్రెసేతర శ్రేణులపైన, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదికి యీ బిల్లు ఉద్దేశింపబడిందని ప్రతిపక్షాలు చేసిన విశేష విమర్శకు బిల్లు తృతీయ పఠనం సందర్భంలో శ్రీ చవాన్ జవాబిస్తూ ఏ పార్టీ పట్ల ప్రభుత్వానికి శత్రుత్వం లేదని అన్నారు. భారతదేశ రాజకీయాలలో తీవ్రవాదపార్టీలయిన మార్క్సిస్టు, స్వతంత్ర పార్టీలపై ప్రభుత్వానికి శత్రుత్వం [illegible] భావించడం పూర్తిగా తప్పు అని ఆయన చెప్పారు.

మార్పు చెందుతున్న దశలో దేశం కొనసాగుతున్నది. [illegible] చెందుతుంది. ఈ దశలో దేశ సమగ్రతకు ప్రమాదకరమైన అస్థిరతను సృష్టించే కొన్ని శక్తులపై ఈ బిల్లు ప్రయోగింపబడుతుందన్నారు.

చర్చ సందర్భంలో ప్రధానంగా రెండు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఒకటి ప్రతిపక్ష రాజకీయపార్టీలపై ఈ బిల్లు ఉపయోగించబడుతుందని. రెండవది ఎవరిపైన ఈ బిల్లు ఉపయోగించరాదన్న [illegible] సిద్ధాంతమని శ్రీ చవాన్ అన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్షాలను [illegible] ఉపయోగిస్తుందన్న విమర్శను ఆయన [illegible] [illegible]

[illegible]

(మిగతా 6 వ పేజీలో)

భారత ఎగుమతుల ఆదాయం తగ్గుదల

కలకత్తా డిసెంబరు 20

భారతదేశంలో ఎగుమతి ఆదాయం 1966 - 67 సంవత్సరములో 153 కోట్ల 45 లక్షల డాలర్లకు పడిపోయింది

క్రిందటి సంవత్సరం ఈ ఆదాయం 162 కోట్ల 54 లక్షల డాలర్లుండేది. క్రిందటి సంవత్సరంతో పోలిస్తే 14 కోట్ల 9 లక్షల డాలర్లు తగ్గిపోయింది

ఈ విషయాన్ని నేడు భారత [illegible] ఛాంబర్ [illegible] వ్యాపారశాఖ వెల్లడించింది [illegible] పరిశీలన [illegible] మున్నగు వస్తువుల ఎగుమతులు గణనీయంగా పడిపోయాయని [illegible] జరిపిన పర్యవేక్షణ మూలంగా బయల్పడింది.

మోటారు బస్సులపై పన్ను తగ్గింపుకు మురార్జీ తిరస్కారం

రాజ్యసభలో

న్యూఢిల్లీ, డిసెంబరు 20

మోటారుబస్సులపై కేంద్ర సుంకాన్ని కొంత తగ్గించాల్సిందిగా నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు చేసిన డిమాండ్‌ను ఉప ప్రధాని ఆర్థికమంత్రి అయిన శ్రీ మురార్జీ తిరస్కరించారు.

ఎన్నో దేశాల్లో ఎన్నో వస్తువులపై [illegible] విధించబడుతున్నాయని [illegible] దేశమైన భారత్ [illegible] ఇవ్వగల వారివద్ద నుంచి పన్నుల రూపంలో అదనపు ధనం రాబట్టుకునే ఈ విధానం ప్రవేశపెట్టబడిందని [illegible] చెప్పారు.

[illegible] ఎక్కువ సంఖ్యలో కొందరు దేశంలో [illegible] తగ్గిపోతుందన్నారు.

కేరళ స్థానిక ఉద్యోగులకు కేంద్ర డి. ఏ.

డిసెంబరు 1 నుండి అమలు

తిరువనంతపురం. డిసెంబరు 20

కేరళలోని పంచాయితీ పురపాలకసంఘాల ఉద్యోగులకు కూడా కేంద్ర స్థాయీ కరువు భత్యాలను ఇవ్వటానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ నిర్ణయం డిసెంబరు 1 నుండి అమలులోకి వస్తుందని ఈ విషయాన్ని పత్రికల వారికి వెల్లడించిన ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు. [illegible] ఉద్యోగులకు కేంద్ర స్థాయీ కరువుభత్యం ఇవ్వటానికి అవసరమైన [illegible] 75 శాతం భరించటానికి ప్రభుత్వం నిర్ణయించుకొందని ఆయన తెలిపారు

కాంగ్రెస్ సమావేశం హైద్రాబాదులో

జనవరి 7 నుండి 11 వరకు

న్యూఢిల్లీ, డిసెంబరు 20

వచ్చే కాంగ్రెస్ సమావేశం హైదరాబాదులో జనవరి 7 నుండి 11 వరకు జరుగుతుంది. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు [illegible]తోను, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం నేడు తీసుకోబడింది.

త్రిభాషాసూత్రాన్ని అన్ని రాష్ట్రాలూ అమలుపర్చాలి

రాజ్యసభలో ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20

త్రిభాషాసూత్రాన్ని అన్ని రాష్ట్రాలూ అమలుపర్చడం ద్వారా భాషావిభేదాలను రూపుమాపవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

[illegible] అని అన్నారు.

[illegible]

హిందీని సంధాన భాషగా ఎన్నుకొనడానికి కారణం అది, మిగతా భాషలకన్న [illegible] ఇందుకు కారణం [illegible]

[illegible] భాగంగా [illegible] దానికి ఒక సంధాన భాష అవసరం. అయితే [illegible] ఇంగ్లీషును నేర్చుకోవాలి. [illegible] తెలియజేశారు.

[illegible]

[illegible] అని ఆమె [illegible] చెప్పారు.

[illegible] భాషను [illegible] ఉపయోగపడుతుంది.

భాషనేర్చుకొనే [illegible]

(మిగతా 6 వ పేజీలో)

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

2 వ పేజీలో

[సం॥]

న్యూఢిల్లీ, డిసెంబరు 20

గవర్నర్లపై [illegible] పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు [illegible] నేడు జరగాల్సిన చర్చలు [illegible] చట్టవ్యతిరేక చర్యల నిరోధక బిల్లుపై చర్చలు జరుగుతున్న కారణంగా నిరవధికంగా వాయిదా వేయబడ్డాయి.

విద్యార్థులపై ఘోష్ ప్రభుత్వ యుద్ధ ప్రకటన: ఐక్యసంఘటన ఖండన

కలకత్తా, డిసెంబరు 19

డాకర్ పి సి. ఘోష్ పోలీసు ప్రభుత్వం ప్రస్తుతం విద్యార్థులపై యుద్ధం ప్రకటించిందని ఐక్యసంఘటన నేటి రాత్రి ప్రకటించింది.

నేడు ఎస్ప్లనేడ్ వద్ద శాంతియుత విద్యార్థి ప్రదర్శకులపై పాశవికంగా [illegible] విద్యార్థులను బాదగా ఐక్యసంఘటన తెలిపింది.

యూనిఫారంలో లేకుండా సాధారణ దుస్తుల్లోవున్న పోలీసులు ఆకస్మికంగావచ్చి విద్యార్థులపైన, మార్గాన వెళుతున్నవారిపై దాడి జరపడం పోలీసు పశుత్వాన్ని ప్రస్ఫుటంచేస్తున్నది. ఈ దాడి ఫలితంగా

(మిగతా 6 వ పేజీలో)

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గబ్బిట గోపాలరెడ్డి మృతి



హైదరాబాద్ డిసెంబరు 20

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గబ్బిట గోపాలరెడ్డి ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు క్యాన్సర్ వ్యాధితో చనిపోయారని [illegible]

వ్యాధి తీవ్రం కావటంతో స్పృహ లేని స్థితిలో ఈ రోజు మధ్యాహ్నమే ఆయనను హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ గోపాలరెడ్డి మాజీ శాసనసభ్యులు వీరు వరంగల్ జిల్లాలో [illegible] నియోజకవర్గం నుండి 1962 లోనూ, జనగాం నియోజకవర్గం నుండి 1967 లోనూ పోటీ చేశారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ప్రగాఢ సానుభూతి

[illegible] శ్రీ గోపాలరెడ్డి [illegible] ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ఈ రోజు ఒక ప్రకటన విడుదల చేసింది. [illegible] ఆయన ఒకరని, నిజాం నిరంకుశ [illegible] వ్యతిరేకంగా [illegible] తెలంగాణా [illegible] నల్లగొండ వరంగల్ జిల్లాల్లో [illegible]

(మిగతా 2 వ పేజీలో)


27 వ రోజు
అన్నపూర్ణా వారి
పూలరంగడు
నిర్మాత డి.మధుసూదనరావు
కెమెరా పి.ఎస్.సెల్వరాజ్ • సంగీతం సాలూరి రాజేశ్వరరావు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
స్టూడియో శ్రీసారథీ • [illegible]
బుద్ధిబలంతో కొండంత శత్రువుని పిండిచేసిన అసాధ్యుని కథ
NVKB

ఆంధ్ర యూనివర్శిటీ యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

ఆంధ్ర యూనివర్శిటీ [1967 అక్టోబరు] యస్.యస్.యల్.సి పరీక్షా ఫలితాలు యీ దిగువ ఇస్తున్నాం.

ప్రైవేటు అభ్యర్థులు

10 18 25 34 40 41 42 43 44 45 51 53 59 60 61 63 64 70 81 90 91 94 97

104 05 08 17 30 32 33 42 45 63 64 79 84 86 94 95

201 07 08 09 14 17 20 34 39 47 57 58 73 81 82 91 92 94

304 07 10 12 25 26 27 30 32 58 60 62 66 75 84 91 99

403 04 08 09 12 18 20 21 22 27 28 36 42 43 45 46 47 50 52 53 56 57 62 66 67 68 69 71 73 to 76 78 80 89 95 96 98

505 06 10 19 21 to 24 26 27 28 30 31 33 35 39 43 to 46 59 65 67 72 83 to 86

628 29 41 47 49 53 57 60 65 68 69 71 84 88

703 13 24 25 28 29 32 39 46 47 56 62 65 70 75 87 96 97 98

805 08 10 11 13 15 16 17 23 29 to 31 33 43 49 52 54 59 66 70 to 72 77 78 87 90 to 93 96 98 900 10 11 12 20 32 36 43 47 to 50 55 64 69 71 to 74 76 79 82 84 88 90 92 95 96 97

1010 13 14 34 53 53 63 65 67 70 83 99 103 34 35 40 65 73 76 80 81 82 84 85 88 93 95 to 200 04 08 26 27 29 31 36 39

1240 61 70 74 82 95 98 to 300 14 16 19 22 30 43 49 55 58 63 64 81 94 95 97 98 405 10 21 23 24 27 31 33 35 37 38 42 43 45 46 49 50 53 54 55 56 57 59 62 64 66 69 75 80 85 87 to 91 93 to501 04to11 13to16 19 20 22 23 25 30 31 35 36 43 46 47 48 49 53to56 69 70 75 77 to 82 96to99 607 15 26 32 33 36 38 39 50 54 57 62 64to66 69 71 73 77to79 84 85 88 90 91 92 95 709 26 34 38 42 43A 45 48 57 61 64 65 69 74 77 78 79 81 83 84 85 85A 94 95 98 99 800 02to13 15 16 19 20 23 75 83 93 914 to 17 19 94

2000 02 19 20 23 25 27 40 56 59 66 85 94 95 100 03 05 06 10 15 18 21 26 38 40 42 46 47 48 50 52 54 55 58 61 63 65 to 68 72 79 81 84 to 86 89 90 192 94 95 98 99 202 05 08 09 11 14 15 19 to 21 23 26 27 30 32 to 34 36 38 39 42 43 49 52 to 54 59 61 to 63 65 70 73 74 78 79 89 94 95 97 303 07 09 to 12 18 20 37 49 53 65 67 69 74 78 83 92 94 395 427 35 50 52 53 63 72 83 84 85 503 06 11 22 26 29 35 37 40 42 45 48 50 51 55 59 61 to 68 73 to 76 88 92 to 97 600 01 03 04 05 09 38 49 51 52 53 55 58 74 710 22 23 30 34 35 41 51 52 65 68 830 48 49 54 60 68 72 73 76 910 16 18 20 21 25 26 45 50 53 54 61 64 78 80 84 91 94 96 99

3002 06 10 11 13 16 17 18 22 26 29 33 34 35 36 38 41 44 45 56 60 67 69 71 76 80 83 85 88 90 91 94 96 97 100 03 05 06 09 to 12 18 19 21 to 35 37 39 43 49 to 51 55 60 61 66 75 77to79 82 83 85 87 89 90 91 93 95 97 200 06to 08 14

633 66 78 89 99 301 02 05 07 28 29 32 42 45 70 72 77 79 81 83 98 401 30 539 43 89

601 13 15 17 28 31 32 45 48 62 64 72 85 86 96 99

701 05 08 15 to 17 21 to 23 31 33 44 50 51 53 59 69 75 76 78 81 84 85 90 91 94 95 97 99

801 05 14 15 16 19 50 54 59 60 61 84 85 89

930 34 37 39 41 64 68 93

4004 03 43 70 80 95 98

100 12 16 22 28 34 35 38 43 46 51 52 54 56 58 60 61 68 69 71 72 74 75 76 79 82 86 87 89

225 35 45 47 79 86 92 93 95 96 97 98 99

305 06 07 11 12 13 17 18 26 29 32 38 41 43 57 71 76

97 406 11 12 15 16 17 29 32 33

532 33 34 40 43 45 48 51 62 67 68 69 71 73 74 76 78 80 82 83 85 87 92 to 94

600 02 05 06 09 to 11 13 14 19 23 25 to 29 31 32 33 36 37 43 46 to 48 51 54 56 59 61

706 07 10 11 17 23 25 34 36 38 41 59 63 67 91 95 96 98

801 05 09 10 14 to 16 19 22 23 25 28 32 38 39 42 45 46 52 53 54 57 58 59 61 66 69 to 73 78 79 91 95

900 09 34 53 64 67 77 93 97

5000 14 21 to 23 26 28 35 37 39 40 49 52 53 56 57 58 61 62 67 68 75 78 88 94 to 96 114 15 22 26 27 52 60 63 64 65 67 81 87 88 91 99

205 08 09 10 13 14 18 19 23 24 25 27 29 to 34 37 38 43 46 49 to 51 53 54 55 72 74 84 85 87 88 98 99

315A 17 25 29 34 35 40 43 44 48 50 51 54 57 60 63 66 70 73 75 76 78 88

414 23 28 30 36 38 42 44 45 48 50 53 55 59 60 64 67 71 74 75 79 83 85 to 91 93 98

505 10 12 14 15 19 22 24 25 27to 32 34 40 43 47 to 50 52 54 55 59 60 62 63 64 66 67 69 71 74

577 82 to 85 89 90 92 93 94 96 98 99

600 02 03 07 08 09 13 15 18 20 22 25 27 35 36 37 42 43 45 46 48 to 52 54 55 57 58 59 61 63 64 65 67 to 70 73 74 80 81 82 84 to 88 92 94 to99 753 59 62 64 66 67 73 74 77 to 80 82 83 86 88 96 97 99

805 08 10 12 to 15 18 24 28 33 35 37 38 48 50 52 55 56 62 65 75 78 80

910 11 16 18 23 32 36 39 42 46 47 50 61 64 65 66 86

6025 27 38 40 42 48 49 53 68 69 72 73 76 79 83 84 89 92 93 94 97 98

100 to 02 10 23 28 38 41 42 45 49 to 52 55 58 60 63 65 67 68 70 72 76 78 79 82 87 90 95 97

201 05 06 09 to 12 69 70 81 99

302 08 41 46 48 54 61 62 73 78 79 83 93

405 09 12 20 23 24 26 27 28 32 34 44 45 47 50 55 56 58 66 69 71 73 83 84 85 92 94 95

507to10 14 15 17 18 19 46 47 49 50 52 53 54 97

623 25 26 33 41 43 56 59 63 65 68 69 70 73 74 77 79 81

724 26 30 44 46 47 55 56 59 66 to 69 73 79 80 82 83 84 85 87 87A 89 to 94 96 97 99

801 02 04 07 to 11 13 19 20 23 24 32 to 34 37 39 39A 44A 45 to 47 50 to 57 59 61 to 66 69 70 74 75 87 96 98

908 12 33 37 38 to 40 43 47 50 57 61 63 68to 71 76 79 81 83 85 86 89 93 94 98 99

7000 03 06 07 10 13 14 17 20 31 36 37 46 to 48 52 57 59 61 62 74 76 81 92

107 09 16 18 31 37 40 42 43 47 49to53 60 61 63 to 65 69 71 74 78 81 83 85 87 89 to91 93 95 97 98

203to 05 07 09to 11 15 17 23 24

7226 30 31 to 34 36 39 41 44 to 46 49 53 54 60 to 64 67 70 72 to 77 80 88

328 35 40 45 54 56 57 59 61 63 65 69 72 73 74 79 81 87 88 91 93

404 07 09 10 13 15 16 17 79 84 86 87 88 93

502 15 16 33 35 37 43 46 49 62 66 68 75 76 81 to 86 88 89 93

601 03 05 to 07 10 13 15 16 17 20 21 30 32 38 to 40 43 44 47 to 49 54 58 61 to 66 80 84 to 86 91 92 94 96 97 99

700 01 02 05 10 14 20 23 34 38 50 75 76 77 79 80 84 87 90 93 96

802 03 08 19 20 23 29 34 35 36 38 40 41 49 84 89 99

901 06 09 12 13 18 23 25 29 32 33 36 38 39 41 43 46 49 50 53 60 63to67 69 71 73 80 82 83 88 91 93 95 98

8001 03 08 10 14to17 23to26 30 34 35 37 43 44 46 49to52 54 56 57 59 60 64 65 67 68 69 75 90

105 07 08 12 13 16 23 27 30 36 39 41 47 48 53 56 60 61 64 69 73 82 83 86 89 90 94 99

200 01 02 04 06 07 09 11 23 24 25 31 37 38 40 44 48 56 58 62 65 72 73

ఓ. యస్. యస్. యల్.సి. పబ్లిక్ పరీక్ష

8279 81 to 83 92 97 98

300 11 to 14 16 17 18 20 22 35 37

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఏరియా

8341 44 48 49 52 54 65 82 84

401 18 33 37 50 56 67 70 74 77 80 89 94 97

500 02 09 12 14 18 24 25 27 28 36 40 42 48 50 to 52 55 58 61 69 71 72 78 79 82 85 to 88 91 92 94 98

27601 02 04 05 10 22 23 24 26

30 36 37 45 47 47-A 49 756 84 86 91 96

800 03 04 13 14 22 to 25 29 42 53 58 60 74 80 81 84 85 89 90 93

9003 06 08 10 11 13 to 16 23 24 26 29 30 33 43 to 47 49 51 52 54 55 56 59 61 63 64 66 74 75 76 80 to 85 87 90 95

100 09 11 12 15 20 21 24 29 30 32 33 35 37 to 39 42 44 45 50 to 55 58 60 61 65 69 70 71 73 75 77 81 91 93 to 95 97

205 06 07 13 to 15 17 20 21 22 23 25 to 28 31 to 33 37 39 40 42 44 51 54 56 58 61 62 64 to 66 72 77 82 98

307 10 13 to 15 18 21 23 25 to 29 33 39 42 44 48 52 53 55 56 58 60 61 65 79 81 82 83 85 to 87 90 to 401

03 07 08 12 13 15 16 22 23 24 25 26 28 83

532 33 35 38 39 40 41 42 46 48 50 52 58 63 69 73 75 76 81 83 85 86 87

621 34 45 52 53 55 57 60 61 62 64 65 68 70 74 79 82 86 87 88 99

702 05 06 07 08 09 36 46 47 50 61 66 67 71 72 75 76 79 80 to 84 87 89 95 99 800 03 04 11 12 15 16 17 19 20 22 29 33 35 36 43 44 88 93 97 98

902 23 25 26 27 35 37 39 42 43 44 45 60 61 64 70 80 92

10004 09 11 20 30 42 45 47 49 50 55 to 57 59 60 63 65 69 70 72 73 78 80 87 90 91 94 95 100 01 03 05 06 09 11 12 15 21 22 23 26 32 35 36 37 45 46 52 61 64 66 69 75 78 80 82 206 17 25 27 30 32 34 39 42 to 44 46 to 48 50 to 54 56 57 60 61 63 71 72 73 74 75 78 79 80 to 84 86 87 89 92 93 97 98 99

301 02 03 06 to 09 12 15 17 19 to 21 25 26 28 29 30 32to37 86 93 99

407 15 16 18 26 27 71 85A

544 51 71 72 77 78 80 94

603 to 06 36 37 38 42 46 83 85 88 to 91 93

703 08 14 19 21 24 33 34 36 39 43 57 65 66 78 82 95 97 98

801 10 25 28 29 30 31 33 41 42 43 46 70 78 85 90 92 93 94 97 98

902 05 12 22 30 31 40 50 52 53 55 58 59 60 64 67 68 71 72 74 76 80 81 82 83 85 88 91 92 93 94 95

11000 03 04 07 08 09 54 62 63 64 78 89

11124 34 40 46 55 57 58 60 62 64 65 66 68 69 70 73 93 98

241 50 55 61 64 65 68 79 80 81

300 03 09 12 14 23 31 32 55 57 62 73

447 50 55 56 62 65 69 72 77

572 79 81 582

620 32 35 36 45 50 55 63 64 65 66 69 70 72 to 75 78 83 96

705 09 11 15 20 28 43 69 70 72 73 75 to 78 82 85 87 90 92 95 to 97 99

800 02 to 04 06 09 10 to 14 16 21 22 24 to 26 30 31 33 34 35 36 40 41 42 43 44 50 79 85 87 89 90

903 17 27 50 51 54 73 980

12002 04 07 09 10 13 14 18 20 29 39 44 45 64 70 to 72 78 86 93 97

100 17 18 22 25 to 31 39 41 42 48 49 50 52 53 56 58 to 63 65 67 68 72 74 75 76 77 91 93 94 95

201 03 04 07 09 10 11 13 25 26 28 29 37 56

301 03 09 14 15 16 17 19 29 39 41 42 44 46 49 52 53 54 55 56 58 60 61 63 65 66 67 68 70 76 80 84 86

405 06 09 11 12 15 17 22 26 28 29 43 49 55 61

ఓ. యస్. యస్. యల్. సి. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఏరియా

12466 12468
12473 12488
12498 99 501 02 04 06

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును

3448 to 3534
4445 to 4514
5703 to 5757

విజయవాడలో విద్యార్థులపై లాఠీఛార్జి

హైస్కూలు విద్యార్థుల సమ్మె సందర్భంగా

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, డిసెంబరు 20

యస్. యస్. యల్. సి. విద్యార్థులకు రోజుకు ఒక పరీక్ష జరపాలని, పెన్ను పరీక్షలో ఛాయిస్ యివ్వాలని డిమాండ్ చేస్తూ నేడిక్కడ పలు హైస్కూళ్ళలోని విద్యార్థులు సమ్మె జరిపారు.

ఈ సందర్భంగా కొత్తపేటలోని హిందూ హైస్కూలు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి విద్యార్థులపై లాఠీ ఛార్జి జరిపారు. దానికి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తున్నది.

ఈ సమ్మెలో [illegible] హిందూ హైస్కూలు, పాదుర్తి సుందరమ్మ బాలికోన్నత పాఠశాల, ఓరియంటల్ హైస్కూలు, గాంధీనగర్ ఎస్.కె.పి.వి.వి. హైస్కూలు విద్యార్థులు, విద్యార్థినులు సమ్మెలో పాల్గొన్నారు.

వేయి మందికి పైగా విద్యార్థులు పాత బస్తీలో ప్రదర్శన జరిపారు. తదనంతరం జరిగిన బహిరంగసభలో విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

యస్. యస్. యల్. సి. విద్యార్థులకు రోజుకు ఒక పరీక్ష జరపాలని, పెన్ను పరీక్షలో ఛాయిస్ యివ్వాలని తీర్మానించారు. పోలీసు దౌర్జన్య చర్యలను నిరసిస్తూ సభ తీర్మానించింది.

24 గంటల్లో 9 భూకంపనలు

కొలాబా సంస్థ వెల్లడి

బొంబాయి డిసెంబరు 20

నేటి ఉదయం 7.41 గంటల వరకు గత 24 గంటలలోను తొమ్మిదిసార్లు భూమి కంపించినట్లు కొలాబా భూకంపన పరిశోధనశాల రికార్డు చేసింది.

పై తొమ్మిది కంపనంలోను ఏడు కంపనలు స్వల్పమైనవనీ, రెండు కంపనలు మాత్రం ఒకమోస్తరువనీ కొలాబా పరిశోధన సంస్థ ప్రతినిధి తెలియజేశారు. నేటి ఉదయం 5 2 నిమిషాలకు వచ్చిన కంపన బొంబాయి పౌరులందరకూ తెలిసేంతగా వుందని అన్నారు.

ఈ కంపనలకు కేంద్రం కొయినా ప్రాంతమేననికూడా ఆయన చెప్పారు.

భూకంపాలనుండి రక్షణకు సలహా సంఘం

యునెస్కోకు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ డిసెంబరు 19

కొయినా ప్రాంతంలో తరచుగా వస్తున్న భూకంపాలను పరిశీలించి రక్షణకు తగిన సలహాలు యివ్వడానికి ఒక సాంకేతిక కమిటీని వెంటనే భారత్‌కు పంపించవలసిందిగా ఐరాస ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక సంఘాన్ని భారతదేశం కోరినట్లు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె. యల్. రావు నేడిక్కడ చెప్పారు.

భారతదేశం తరఫున ఆ నిపుణుల కమిటీలో [illegible] జరిగిందనీ, ఐరాస సంస్థ నియమించే కమిటీ సభ్యులెవరో తెలిసిన తర్వాత, వీరి నామం [illegible] ప్రకటించబడుతుందనీ అన్నారు.

అలాగా సుప్రసిద్ధ భారత భూగర్భ శాస్త్రజ్ఞులు, భూకంపన పరిశోధన నిపుణులు [illegible] అణుశక్తి మిషన్ సభ్యుడు డాక్టర్ డి యన్. వాడియా, శ్రీ యం.యస్. క్రిష్ణన్, డాక్టర్ కె యల్. రావును కలుసుకొని కొయినా వాతావరణ కారణాలు తదితర అంశాలపై చర్చిస్తున్నారు.

చాలామంది నిపుణులు రేపు బొంబాయి మీదుగా కొయినా వా ప్రాంతాల పరిశీలనకు విమానంపై బయలుదేరి వెళుతున్నారు. ఆ ప్రాంతాన్ని విమానంపై నుండి వారు పరిశీలిస్తారు. వీరికి రక్షణమంత్రిత్వశాఖ సహాయపడుతుంది.

బీహార్ ప్రభుత్వం తన తప్పులను సరిదిద్దుకోవాలి

లేదా మధ్యంతర ఎన్నికలు: రాష్ట్ర కమ్యూనిస్టు సమితి హెచ్చరిక

పాట్నా, డిసెంబరు 19

ఐక్యసంఘటన ప్రభుత్వంలోని భాగస్వాములంతా అంగీకృత కనీస కార్యక్రమానికి భిన్నంగా జరిగిన పొరబాట్లను సరిదిద్దుకోవాలి. లేదా సంఘటనలోని వివిధ పార్టీలమధ్య పెచ్చరిల్లిన, జుగుప్సాకరంగా పరిణమించిన కీచులాటలను తుదముట్టించేందుకు ప్రజల తీర్పు పొందడానికి వీలుగా మధ్యంతర ఎన్నికలకైనా సిద్ధపడాలి అని కోరుతూ బీహార్ కమ్యూనిస్టు సమితి ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గం యీ నెల 14 15 తేదీలలో సమావేశమై చేసిన సర్వసమ్మతి తీర్మానం. ఐక్యసంఘటన ప్రభుత్వంలోని కమ్యూనిస్టు మంత్రులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హాకు ఒక సంయుక్త లేఖ వ్రాశారు.

పై కార్యదర్శివర్గ సమావేశానికి భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్.ఎ. డాంగే హాజరైనారు.

ఐక్యసంఘటన ప్రభుత్వం అంగీకృత కనీస కార్యక్రమానికి విరుద్ధమైన ప్రజావ్యతిరేక చర్యలను తక్షణం విరమించాలి. లేదా ప్రభుత్వంలోని పార్టీల మధ్య పెరిగిన కీచులాటలకు అంతం చేసేందుకు ప్రజల తీర్పును పొందడానికి వీలుగా మధ్యంతర ఎన్నికలకైనా సిద్ధపడాలి అని రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

(యు. ఎన్. ఐ)

ప్రయోగాత్మక బంధనంలో 70 రోజులు

సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశోధన

మాస్కో, డిసెంబరు 20

ఒక చిన్న ఏకాంతపు ప్రయోగాత్మక బంధనంలో ముగ్గురు సోవియట్ పరిశోధకులు 70 రోజులు గడిపారు. స్వేచ్ఛగా పని చేయడానికి కూడా అవకాశంలేని చిన్న మందిరంలో వారు 70 రోజులు వుండగలరని రుజువుచేశారు.

ఆ బంధనంలో ప్రవేశించడానికిముందు ఆ పరిశోధకులైన డాక్టర్ సారిబ్సావ్ గోవ్, ఇంజనీరు బి. [illegible], ప్రతి రోజు యోగిని [illegible] శరీరకంగాను మానసికంగానూ పరీక్షించబడ్డారు. వారి ఆరోగ్య పరిస్థితినిగురించి ఎప్పటికప్పుడు తెలిపే వైద్యపరికరాలు వారి శరీరాలకు అమర్చబడ్డాయి. [illegible] ఆహారం. బీర్. [illegible] ఆహారం ఇతర ఆహారపదార్థాల [illegible] వారికి భోజనంగా ఇవ్వబడ్డాయి.

వారి దిన చర్యలో ముఖ్యమైన అంశం శరీరశ్రమ.

ఈ ముగ్గురు పరిశోధకులూ ప్రతిరోజు సైకిల్ తొక్కేవారు, [illegible] కుంటూ వుండే ఎవరి కుర్చీలోనే వ్యాయామం చేసేవారు. కాని వారి కండరాలు కొంత కృశించాయి. వారిలో మానసికమైన మార్పులు కూడా వచ్చాయి.

ఈ ప్రయోగాన్ని నడిపిన డాక్టర్ వ్లాదిమిర్ స్మిర్నోవ్ 'టాస్' వార్తాసంస్థ విలేకరితో మాట్లాడుతూ ఈ 70 రోజుల కూడా ఆ ముగ్గురు పరిశోధకులు మనో నిబ్బరానికి, స్వాతంత్ర్యానికి ప్రతీక అన్నారు. అయితే వారెవరూ తమ కార్యక్రమాన్ని తప్పలేదు. ఎలాంటి పొరపాటు చేయలేదు. ఈ ప్రయోగం ద్వారా వైద్య, శరీరశాస్త్ర సంబంధమైన సమాచారం చాలా సేకరించబడింది. ఇప్పుడా సమాచారం పరిశీలించబడుతుందని వివరించబడింది. ఈ ప్రయోగం పూర్తి అయి, ఆ ముగ్గురు బయటికి వచ్చిన కొద్ది సేపటికే వారి శారీరక పరిస్థితి తిరిగి మామూలుగా అయింది.

దలైలామా హైద్రాబాద్ రాక

హైద్రాబాద్ డిసెంబర్ 20

టిబెట్ మతసంబంధమైన అధినేత దలైలామా నేడు ఉదయం మద్రాసునుండి హైదరాబాద్ వచ్చారు. ఈయన ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రావడం యిదే ప్రథమం.

నాంపల్లి రైల్వేస్టేషన్ వద్ద రాష్ట్ర మంత్రులు విజయ భాస్కర్ రెడ్డి, గురుమూర్తి నారాయణరెడ్డి ప్రభృతులు స్వాగతం యిచ్చారు.

నేపాల్ రాజుకు సుస్తీ

ఖాట్మండూ, డిసెంబరు 19

నేపాల్‌రాజు మహేంద్రకు నిన్నటినుంచి తీవ్రంగా కడుపులో పోట్లు వస్తున్నట్లు నేడిక్కడ అధికారవర్గంవారు తెలియజేశారు.

నేటిరాత్రి అందిన సమాచారాన్నిబట్టి ఆయనకు కొంతమెరుగైనట్లు తెలుస్తోంది.

తూర్పు యూరప్ విదేశాంగమంత్రులసభ

వార్సాలో ప్రారంభం: పశ్చిమాసియా పరిస్థితిపై సమాలోచనలు

వార్సా, డిసెంబరు 20

తూర్పుయూరప్ సోషలిస్టు దేశాల విదేశాంగమంత్రుల సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమైంది.

సుమారు రెండుగంటలపాటు జరిగిన నిన్నటి ప్రారంభ సమావేశంలో పశ్చిమాసియా పరిస్థితి గురించి చర్చించారు.

ఈ సమావేశం గురువారంవరకు కొనసాగుతుంది. (యు. ఎన్. ఐ.)

గోపాలరెడ్డి మృతి

(1వ పేజీ తరువాయి)

ద్వారా అశేషమైన సేవచేశారని పేర్కొన్నది.

అనన్యసామాన్యుడుగా కృషిచేసిన [illegible] ప్రభుత్వసృష్టికి తేవటానికి సర్వశక్తులూ వినియోగించారని చెప్పింది. ఆరోగ్యం క్షీణించుతున్నా లెక్కచేయకుండా యావజ్జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన సేవాతత్పరుడని శ్లాఘించింది.

శ్రీ గోపాలరెడ్డి మృతి రాష్ట్రకమ్యూనిస్టు ఉద్యమానికి, ముఖ్యంగా తెలంగాణా రైతాంగానికి తీరనిలోటని అన్నది. ఆయన కుటుంబానికి హృదయపూర్వక సానుభూతిని తెలిపింది.

శ్రీ గోపాలరెడ్డికి 5 గురు కుమారులు, యిద్దరు కుమార్తెలు వున్నారు. ఆయన వయస్సు 63 సంవత్సరాలు.

విషాదవార్త వినివెంటనే కమ్యూనిస్టు నాయకులు తమ్మారెడ్డి, వై. వి. కృష్ణారావు, డా॥ రాజ్‌బహదూర్‌గౌర్, [illegible] కమలాదేవి, కె. యల్. మహేంద్ర హాస్పిటల్‌కు వెళ్ళారు. శ్రీ రెడ్డి భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామం [illegible] తరలిస్తున్నారు.

రాష్ట్రకార్యదర్శి వర్గంతరఫున కమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మారెడ్డి గిన్నివహాద్ శ్రీమతి [illegible] భౌతికకాయంవెంట వెళుతున్నారు.

సంతాపం

శ్రీ వై. వి. కృష్ణారావు, టి. వి. నారాయణ, శ్రీ సుందరరెడ్డి, శ్రీ సత్యనారాయణ రెడ్డి, రావి నారాయణ రెడ్డి ప్రభృతులు శ్రీ రెడ్డి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ శ్రీ రెడ్డి మరణం వల్ల రైతు ఉద్యమానికి, తదితర రంగాలకు తీరనినష్టం కలిగిందని తెలిపారు.

శ్రీ రెడ్డి భౌతిక కాయాన్ని తరలించే ముందు రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. శ్రీ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించేందుకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, తమ్మారెడ్డి, గిన్నివహాద్, రాజ్‌బహదూర్‌గౌర్, సంగం అప్పారావు, ఎల్లమందారెడ్డి, కె యల్. మహేంద్ర, సత్యనారాయణరెడ్డి, జొన్నలగడ్డ సత్యనారాయణ, యువజన, విద్యార్థి నాయకులు, బి. ఎ. నాగేశ్వరరావు, సుధాకరరెడ్డి, శాసనసభలో మాజీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు, అక్కడ [illegible] కమ్యూనిస్టుపార్టీ, వివిధ ప్రజా సంఘాల తరఫున పూలమాలలువుంచి అంతిమ వీడ్కోలు యిచ్చారు.

బీహార్‌లో కాంగ్రెస్,శోషిత్‌దళ్ మిశ్రమ ప్రభుత్వం

స్థాపనకు కాంగ్రెస్ కార్యవర్గానికి అధికారం

పాట్నా, డిసెంబరు 19

బీహారులో శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా నాయకత్వాన గల ఐక్యసంఘటన ప్రభుత్వానికి మెజారిటీ లేదనీ, దాన్ని వెంటనే రద్దుచేసి, దానిస్థానంలో కాంగ్రెసు శోషిత్‌దళ్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గంచేసిన నిర్ణయాన్ని పర్యవేక్షక సమావేశం నేడు ధృవీకరించింది.

ప్రస్తుతంవున్న ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోసి, కాంగ్రెసు బయటవుండి శోషిత్‌దళ్ ప్రభుత్వాన్ని ఏర్పరచకూడదా అని కొంతమంది సభ్యులు అడిగారు. ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి మాత్రమే కాంగ్రెసు అంగీకరించిందని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ ఎం. పి. సిన్హా చెప్పారు.

ఉత్తర వియత్నాంపై

2 రోజుల్లో 13 విమానాలు ధ్వంసం

టోక్యో, డిసెంబరు 20

నిన్న, మొన్న రెండు రోజుల్లో ఉత్తర వియత్నాంపై 13 అమెరికన్ యుద్ధ విమానాలు కూల్చబడినాయి.

నిన్న అయిదు విమానాలు, మొన్న 8 విమానాలు కూల్చబడినాయని హనోయ్ రేడియో ప్రకటించింది.

వీటితో ఉత్తర వియత్నాంపై కూలిన అమెరికావిమానాలసంఖ్య 2,682 కి పెరిగింది.

హనోయ్‌పైకి రాకముందే మొన్న కొన్నింటిని ఉత్తర వియత్నాం యుద్ధవిమానాలు ఎదురువెళ్ళి ప్రతిఘటించి వెంటాడాయి.

చావన్ మౌనం

(1వ పేజీ తరువాయి)

హోం మంత్రి మిన్నకుండి పోయారు.

కేంద్రమంత్రులనిద్రాహారాదులుమాని రాత్రింబవళ్ళు చర్చిస్తున్న యీ సమస్యపై సమాధానానికి కూడా నోటీసు కావాలా అని శ్రీ గుప్తా మంత్రిని నిగ్గదీశారు. ఇందుకు కూడా మంత్రి మూగనోము వహించారు.

స్పీకర్ అధికారాలను త్రోసిరాజని చేసేందుకు యేదన్నామార్గం కనుగొన్నారా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు ఆదేశమేమైనా యిచ్చారా అని శ్రీ టి విశ్వనాథన్ [illegible] "గవర్నర్‌కు ఆదేశాలిచ్చే సమస్యేలేదు" అని చావన్ జవాబిచ్చారు.

ఇ. కె. నైర్: "పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, గవర్నరూ ఆదేశంగా ఢిల్లీయాత్రలు జరుపుతున్నారుగదా; ఆదేశంగా కేంద్ర మంత్రులతో మంతనాలాడుతున్నారుగదా; ఆ రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్ఠంభన పరిష్కారానికి వారేమి చేసిందీ, వారు శాసనసభను ఎందుకని సమావేశపరచలేకపోయిందీ అడిగారా?"

శ్రీ చావన్: "నేనా విషయం వారితో చర్చించలేదు."

కాలిఫోర్నియాలో శాంతి ప్రదర్శకుల అరెస్టు

ఓక్‌లాండ్, డిసెంబరు 18

క్రిస్మస్ గీతాలు ఆలాపిస్తూ, పూలగుత్తులు చేబూని కాలిఫోర్నియాలోని ఓక్‌లాండ్ సైనిక రిక్రూటింగ్ కేంద్రం వద్ద ప్రదర్శన జరిపిన 250 మంది శాంతి ప్రదర్శకుల్ని పోలీసులు అరెస్టుచేశారు.

కార్మిక యాత్ర

(1వ పేజీ తరువాయి)

హెచ్ యమ్ యస్. అలాగే బి. ఎన్. టీ. యు. సి. [illegible] రాష్ట్ర ఉద్యోగుల మధ్య క్రమంగా అభివృద్ధి చెందుతున్న ఐక్యతా ధోరణిని ఏ. పి. టి. యు. సి. కార్యవర్గం గుర్తించింది. కొంతమంది బి. యన్. టి. యు సి నాయకులు విచ్ఛిన్నచర్యలకు పూనుకున్నా అనేక పోరాటాల సందర్భంలో ఈ ఐక్యత వ్యక్తమయ్యింది.

ఇటువంటి పరిస్థితిలో మావో భావనలతో ఉద్రేకులైన కొంతమంది వ్యక్తులు, ఒక పథకం ప్రకారం కార్మిక ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికి సన్నద్ధమయ్యారు. అదృష్టవశాత్తు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో వీరికివున్న పలుకుబడి చాలా అత్యల్పం. 20 వేల సభ్యత్వం గల బి. ఎల్. టి డి వర్కర్స్ యూనియన్, బ్రిటిష్ ఇండియా వర్కర్స్ యూనియన్, బయలాడిల్లా [illegible] ఎంప్లాయీస్ యూనియన్‌లను చీల్చడానికి వీరు చేసినయత్నాలు ఘోరంగా విఫలం అయినాయి. తమ ప్రయత్నాలు విఫలం అయినా మెజారిటీ నాయకత్వంపై మావో ధోరణిలో అపవాదులువేసి ఆరోపణలు ప్రారంభించారు.

చాలాకాలంనుంచి వీరిపట్ల మెతకదనం ప్రదర్శించిన కార్యవర్గం యిపుడు [illegible] వాలాజీవాస్. ఎ. ఆంజనేయులు. వట్టా సత్యనారాయణ. సి. లక్ష్మీదాస్, కృష్ణన్ నాయర్, మరొకరిపైన క్రమశిక్షణాచర్యలు తీసుకున్నది.

పోటీ కమిటీలను వ్యతిరేకిస్తూ ఏ. పి. టి. యు సి నిర్మాణం కట్టుదిట్టంగా వుంచటం శ్రేయస్కరం.

హజారీ నివేదికపై లోక్‌సభలో చర్చ వాయిదా: సమయాభావం సాకు

న్యూఢిల్లీ డిసెంబరు 19

పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంపై హజారీ కమిటీ సమర్పించిన నివేదిక లోక్‌సభలో వచ్చే నెలలో చర్చకు పెట్టబడనున్నట్లు భావించబడుతోంది.

లోక్‌సభ ప్రస్తుత సమావేశంలోనే పై నివేదికపై చర్చకు సమయం కేటాయించవలసిందిగా 38 మంది కాంగ్రెసు సభ్యులతో సహా 107 మంది పార్లమెంటు సభ్యులు పెట్టిన విజ్ఞప్తిని స్వీకరించు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్‌కు యిచ్చారు.

హజారీ నివేదిక చాలా ప్రధానమైనదనీ, లోక్‌సభ సభ్యులు దానిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ వారు తెలియజేశారు.

నివేదికపై చర్చకు తగినసమయం లేదనీ ఈసమావేశంలోనే సభలో ప్రధానమైన అనేక బిల్లులపై చర్చ జరగవలసి వుందనీ స్పీకరు తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఎం.బి.బి.ఎస్. పరీక్షా ఫలితాలు

సెకెండ్ యం.బి.బి.యస్

పార్టు I

1 2 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 22 23 24 25 26 27 28 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 76A 77 79 80 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 101 102 103 105 106 107 108 109 110 111 112 113 114 115 నుండి 123 125 నుండి 133 135 నుండి 139 141 142 144 నుండి 147 149 150 151 153 నుండి 161 163 నుండి 167 169 171 172

పార్టు II

ప్రథమ శ్రేణి: 177 223

రెండవ శ్రేణి: 173 నుండి 177 179 నుండి 182 185 186 189 నుండి 194 196 200 నుండి 210 213 214 215 216 217 218 219 220 221 224 226 227 228 229 230 231 232 233 234 235 236 237 238 239 242 244 245 246 247 264 265 267 269 270 273 274 275 276 277 279 281 282 283 285 286 287 288.

ఫోరెన్సిక్ మెడిసిన్, టాక్సికాలజీ ఉత్తీర్ణులు: 243 250 251 252 253 254 255 259 271 272.

పాథాలజీ బాక్టీరియాలజీ ఉత్తీర్ణులు: 188 195 198 241 257 258 259 260 261 262 263 271 280 290 294 295 298.

ఫైనల్ యం. బి. బి. యస్

పార్టు I

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 297 298 299 300 304 305 306 307 308 309 311 314 315 316 317 318 319 320 321 322 323 326 327 328 329 330 332 347 348 349 351 354 355 356 357 359 362 365 366 367 369

అప్తాల్మాలజీ ఇ. యన్. టి ఉత్తీర్ణులు: 324 337 339 340 341 342 369 370 371 372 373

సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్: 301 302 303 310 312 313 333 336 338 [illegible] 343 344 345 350 352 353 355 360 361 363 364 374

శ్రీ వాణీనికేతన్
డోర్నకల్‌రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-2

పి యు సి., యస్ యస్ యల్. సి మెట్రిక్ ప్రీ మెట్రిక్ తరగతులకు శిక్షణ ఇవ్వబడుచున్నది.
1968 మార్చి S. S L. C. క్లాసులు.
P. U. C. అడ్వాన్సు తరగతులు వెంటనే ప్రారంభించబడును.
హాస్టల్ వసతి — లేబరేటరీ

అధ్యక్షుడు: కె. రామచంద్రరావు. బి ఎ..
ప్రిన్సిపాల్: టి. రంగనాథం. బి. ఎ. బి ఇడి., (రిటైర్డు హెడ్‌మాస్టరు)

ఫోన్ 3875
స్థాపితం 1950
విజయ ట్యుటోరియల్ కాలేజి
ప్రకాశంరోడ్, విజయవాడ-2
బ్రాంచి - ఖైరతాబాద్ - హైద్రాబాద్-4
ఫోను: 36922
1968 మార్చి పరీక్షలకు
తర్ఫీదు యివ్వబడును.
ప్రిన్సిపాల్ - చిరంజీవరావు ఎం. ఎ..

విశాలాంధ్ర

పెట్టుబడిదారీ పంథా

కలకత్తాలోని అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్షిక సభలో ప్రతి ఏటా ప్రధానో, ఉపప్రధానో మాట్లాడటం పరిపాటి.

పెట్టుబడిదారీవర్గ ప్రతినిధులతో తమ తాదాత్మ్యం నిరూపించుకునేందుకు ప్రభుత్వ బాధ్యులకు ఇదొక అవకాశం.

ఈ ఏడు ఉపప్రధాని మురార్జీదేశాయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అజయ్‌ముఖర్జీప్రభుత్వాన్ని పడగొట్టిన 'ఆనందం'తో శ్రీ మురార్జీ కలకత్తా వాణిజ్య ప్రముఖులకు తన హృదయం విప్పి మాట్లాడినట్లున్నాడు.

ఈఏడు పంట బాగా పండనున్నదని పారిశ్రామిక మాంద్యం ఇక నేడో రేపో అంతం కానున్నదని, ఉత్పత్తిరేటు 12 శాతం వరకూ ఉన్నదని ఎగుమతులను పెంచి లాభార్జన చేయుటకు తరువాయి అని హితోపదేశం చేశాడు.

వాణిజ్యవర్గాలకు దీర్ఘకాల హితోపదేశాలకంటె, తక్షణమే లాభకరమైన చర్యలంటే ఎక్కువ మక్కువ. సహజంగానే తమపైన పన్నులభారం హెచ్చుగా ఉన్నదని, తగ్గించవలసిందని వారు విజ్ఞప్తిచేశారు. పన్నుల విధానాన్ని సులభతరం చేసేవిషయం, అనగా పెట్టుబడిదారులపై పన్నులను తగ్గించే విషయం ఆలోచిస్తామన్నారు మురార్జీ.

వాణిజ్యవేత్తలు అంతటితో ఊరుకోలేదు "పంటలు బాగా ఉండగలవన్నారు వనరులేమో కావాలి కనుక గ్రామసీమలపై పన్నులను పెంచి వనరులను రాబట్టే విషయం ఆలోచించరాదా" అని సూచించారు. అందుకు మురార్జీ అంగీకరించి, పెట్టుబడిదారులకు మరో ఆహ్వానం కూడా చేశారు గ్రామసీమలకు వెళ్ళి గ్రామీణ ధనిక రైతాంగంతో కలిసి పరిశ్రమల స్థాపనకు కృషి చేయవలసిందిగా సలహా యిచ్చారు

పరస్పరం వెలువడే ఈ సలహాలూ సూచనలూ చూస్తుంటే భారత ప్రభుత్వం ఎంత ఖచ్చితంగా పట్టణాలలోనూ, గ్రామాలలోనూ పెట్టుబడిదారీ పంథాలో ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నదో బోధపడుతుంది అంతేకాదు పెట్టుబడిదారీ సమాజంలో, రాజ్యాంగయంత్రం, పెట్టుబడిదారుల సమష్టి ప్రయోజనాలను కాపాడే యంత్రాంగం మాత్రమేనని, వర్గదోపిడికి ఒక సాధన మాత్రమేనని మార్క్స్ మహాశయుడు చెప్పిన వాక్యాలు గుర్తుకొస్తాయి.

ఐనా, తన ప్రభుత్వం పెట్టుబడిదారీ పంథాన నడవటంలేదని, కావాలంటే, విస్తారమైన ప్రభుత్వ రంగంవైపు చూడరాదా అని ప్రధాని ఇందిరాగాంధి సమాధానమిస్తున్నారు ప్రభుత్వరంగం రోజురోజుకూ క్షీణిస్తున్నదని, ప్రైవేట్‌రంగ ప్రయోజనాల సాధనకు మాత్రం ఉపయోగపడుతున్నదనే వాస్తవాన్ని ఆమె దాటవేస్తున్నారు.

మరొకవైపున ఆర్థికమాంద్యం ఫలితంగా ఇప్పటి 3½ లక్షల మంది కార్మికులు నిరుద్యోగానికి గురైనారని. 400 పరిశ్రమలను మూసివేశారని అదే ప్రభుత్వంలో కార్మికశాఖామంత్రి జైసుక్‌లాల్ హాథీ లోక్‌సభలో అంటున్నారు.

ఇవన్నీ, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీపంథా దుష్ఫలితాలు మురార్జీ ప్రసంగాలుగాని ఇందిరాగాంధి ప్రకటనలుగాని ఈ వాస్తవాన్ని దాచలేవు.

అవినీతికి మూలం

పోలీసుశాఖ అవినీతికి మూలమన్నదినిజం కాగా స్వార్థపరులైన రాజకీయ నేతలు సంఘ సేవకుల పేరుతో చలామణీ అయ్యే వ్యక్తులు పోలీసు శాఖను ఎలా అవినీతికి ప్రోత్సహించి కాపాడుతున్నారో పంజాబ్ పోలీసు కమిషన్ నివేదిక వెల్లడిస్తున్నది.

తప్పుడు కేసులు మోపటంలోనూ, తమకిష్టులు కానివారిని కేసులలో ఇరికించటంలోనూ ఈ రాజకీయ నాయకులు పోలీసు ఉద్యోగులకు తోడుదొంగలై వ్యవహరించటం మామూలైంది.

చెక్‌పోస్టుల పేరుతో చలామణీ అవుతున్న కేంద్రాలలో లారీ యజమానులు ఉద్యోగులకు నెలసరి మొత్తాలు చెల్లిస్తున్న విషయం సర్వులకు విదితం. ఇట్టి అవినీతి కేంద్రాలను రద్దు చేయవలసిందిగా ఎంత ఆందోళన చేసినా, ఆంధ్రలాంటి రాష్ట్ర ప్రభుత్వాలు సుతరామూ అందుకు అంగీకరించటం లేదు.

మద్యనిషేధ చట్టం అవినీతి ప్రోత్సాహానికి మరొక ముఖ్య కారణం ఈ చట్టంద్వారా అక్రమ లాభాలార్జిస్తున్నవర్గాలే అందరికంటె ఎక్కువగా మద్యపాన దోషాలను ఉగ్గడిస్తూ మద్యనిషేధచట్టం ఉండి తీరాల్సిందేనని గట్టిగావాదించటం జరుగుతున్నది తమ స్వార్థ ప్రయోజనాల రక్షణకే వారీనీతులు ప్రబోధిస్తున్నారు.

బహుముఖాలుగా వ్యాపించి ఉన్న ఈ అవినీతికి సమాజంలోని ధనికవర్గాలు అండదండలుగా ఉంటున్నారు. అపారమైన ధనం కొద్దిమంది చేతుల్లో పోగుపడి ఉండటం, ఆ ధనంతో వారు సమాజ వ్యవస్థను గుప్పెటలో పెట్టుకొని ఉండటం అసలు అవినీతి కంతా మూలం.

ఆర్థికవ్యవస్థపై ఈ గుత్తవర్గాల ప్రాబల్యాన్ని నిర్మూలించనిదే పౌరజీవితంనుండి అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించటం అసాధ్యం.

అదే సమయంలో, నిత్య పరిపాలనా వ్యవహారాలలో, రాజకీయ స్వార్థపరవర్గాల వేలుపెట్టకుండా చూడటమూ అత్యవసరం.

మద్యపానచట్టం చెక్‌పోస్టులవంటి, నూటికి నూరుపాళ్ళు అవినీతికి ఆశ్రయమైన చట్టాలను వ్యవస్థలను వెన్వెంటనే తొలగించటం ప్రథమ కర్తవ్యం.

దిగువ సీలేరు ప్రాజెక్టు సిమెంట్ కుంభకోణంలో రు.10లక్షలుస్వాహా!

పరాకాష్ఠనందుకున్న అవినీతి, ఆశ్రిత పక్షపాతాలను ప్రభుత్వం వెంటనే విచారిస్తుందా?

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

దిగువ సీలేరు ప్రాజెక్టుకు అవసరానికి మించి సిమెంటు తెప్పించినందున చాల భాగం గడ్డకట్టడం. అధిక నిల్వ కారణంగా చెడిపోవటం సంభవించింది. మరికొంత అదృశ్యమైపోయినది. ఈ నష్టం విలువ సుమారు రు 10 లక్షలుంటుంది. లక్ష సిమెంటు బస్తాలు నిరుపయోగమైనాయి

మార్చి 67 లో 40 వేల సిమెంటు బస్తాల వరకు నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్‌కు వచ్చింది. సకాలంలో ఖాళీని గోడౌనులలోకి చేర్చనందున 4 వేల సిమెంటుబస్తాలు ప్లాట్‌ఫారం మీద గడ్డకట్టి రు. 50 వేల రూపాయల నష్టం కలిగింది.

ప్రాజెక్టు అధికారులు రైల్వే అధికారులతో లాలూచిపడి 11 వేల సిమ్మెంటు బస్తాలకు రైల్వే క్లెయిము పెట్టారు. వాస్తవంగా ఈ 11 వేల బస్తాలు చుట్టుపక్కల గ్రామాల్లో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తన తాబేదారుద్వారా అమ్మించారు ఇందువల్ల ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు నష్టపోయింది. ఇదికాక నర్సీపట్నం నుండి సీలేరు ప్రాజెక్టుకు లారీలలో వస్తున్న సిమ్మెంటునుకూడా అమ్మారు ఈ విధంగా కొన్ని కేసులు ఇప్పటికి కోర్టులో దాఖలైనట్లు తెలుస్తుంది. ఈ కేసులను మాఫీ చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గుంటూరులో ఈ ప్రాజెక్టు ఇంజనీరు ఒకరు కట్టుకొంటున్న యింటికి 2½ టన్నుల ప్రభుత్వ సిమ్మెంటు తరలించబడిందని తెలుస్తోంది.

ప్రాజెక్టు సరఫరా అయ్యే నూనె దారిలోనే గల్లంతు

విశాఖపట్నం నుండి దిగువ సీలేరుకు రవాణా అవుతున్న నూనెలో కొంత భాగం దారిలో అదృశ్యమవుతోంది అవినీతిపరులైన ప్రాజెక్టు అధికారుల సహాయంతో దీనిని అమ్ముతున్నారు. ఇప్పటికి ఈ విధంగా రు. 50 వేలపైన నష్టం జరిగింది. తరుగుగా వచ్చిన నూనె విషయంలో అధికారులు విన్నకు నీరెత్తినట్లు కూచుంటున్నారు ఏ చర్య తీసుకోవడంలేదు

ఎక్కువధరలకుసామానుల క్రయం

కొందరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వ్యాపార సంస్థలతో లాలూచిపడి లక్షలాది ఖరీదు చేసే సామానును ఎక్కువ ఖరీదుకు కొనుగోలు చేస్తున్నారు.

ఒక సందర్భంలో 150 రూపాయలు ఖరీదు చేసే వీల్ బాల్స్ 400 రూపాయలు పెట్టికొన్నట్లు తెలుస్తున్నది.

విడిభాగాల అమ్మకం

దిగువ సీలేరు ప్రాజెక్టుకు చెందిన మెషనరీ విడిభాగాలు అవినీతి పరులైన అధికారులు అమ్ముకుంటున్నారు. సోర్సునుండి రిజిస్ నాటిక్స్ 70 దాకా యిలా అమ్ముకున్నారు.

ఎన్. ఎమ్. ఆర్ లను పెట్టి ప్రభుత్వ పనులు చేయించకుండా డబ్బు కొట్టేసింది. ఆఫీసు ఇంటికి పర్నిచర్ చేయించుకొంటున్నారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యింటిలో సామాను, యితర అధికారుల యింటిలో సామాన్లు యీ విధంగా తయారు చేయించుకొన్నవి.

బూటక సంస్థద్వారా 6½ లక్షల కుంభకోణం

యునైటెడ్ ప్రావిన్సెస్ కమర్షియల్ కార్పొరేషన్ అనే బూటక సంస్థ ఒక ఎక్స్‌కవేటర్ యంత్రాన్ని శ్రీశైలం ప్రాజెక్టుకు దిగువ సీలేరు ప్రాజెక్టుకు ఒకేసారి అమ్మి యిద్దరివద్ద డబ్బు వసూలుచేసింది. ప్రభుత్వ గుడ్డి పరిపాలనకు ఇది ఒకగొప్పనిదర్శనం కాని ఇంతవరకు ఈసంఘటనను గురించి ఎవరూ పట్టించుకోలేదు

రిటైరైనవారికి తిరిగి ఉద్యోగాలు

ఒకవైపు ఖాళీలు లేవని యువతరం ఉద్యోగుల్ని తీసివేస్తూ రిటైర్ అయిన అసిస్టెంటు ఇంజనీర్లను, టిమర్లను ఉద్యోగాల్లో వేస్తున్నారు. వారికి సంచిపండి జీతాలు. ఎలవెన్సులు యిస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ పనులు నెరవేర్చుకుంటున్నారు.

చెక్కులివ్వడంలో అక్రమాలు

పనులు పరవాచేసి రెండు సంవత్సరాలైనా చెక్కులివ్వని సందర్భాలు అనేకం ఉన్నాయి. కంట్రాక్టర్లు ఆలోమెలైన్లు విశాఖపట్నం వారికి వారంకో జంకో ఇటీవల 30 వేలదాకా చెక్కులు ఇవ్వడంలోని చిదంబర రహస్యం ఏమిటని ఇక్కడ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వంమీద కోర్టులో కేసులు నడుస్తుండగా, ఇటువంటి పక్షపాతాలు అనేకం జరిగిపోతున్నాయి.

తప్పుడు ఎన్. ఎమ్. ఆర్.లు

ప్రాజెక్టులో తప్పుడు ఎన్ ఎమ్.ఆర్ లను వేయడం పరిపాటి అయింది, ఇందుకై ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సస్పెండు చేయబడ్డారు. ఇంకా అనేకమంది ఇదేవిధంగా కొనసాగిస్తున్నారు.

ఆంధ్ర ఇంజనీర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వ అవకతవక పాలనను విమర్శిస్తూ మెమోరాండం దాఖలు చేశారు. కాని వాటిని విచారించకుండా బదిలీలు చేశారు.

ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకల వలన రోగరహతా ఎన్నో వింతైన నష్టాలు జరిగాయి. నాగార్జున సాగర్‌లో కృష్ణానదిమీద కట్టిన రోడ్డు వంతెన, నిర్మాణం లోపంవల్లనే కూలిపోయింది, అందువల్ల రు. 40 లక్షలు కృష్ణలో కొట్టుకొని పోయిన సంగతి ఆంధ్ర ప్రజలందరకూ తెలుసు.

ఈ అవినీతికి అంతులేదా?

పబ్లిక్ వర్క్సు మంత్రులుగా ఎవరువచ్చేవారి అధికారులకే ప్రమోషనులు కంట్రాక్టులు లభించటం ఆంధ్రలో సర్వ సామాన్య విషయమైపోయింది. ప్రమోషన్లకు రేట్లు వారీగా ముందుగానే నిర్ణయించబడిపోయాయి. లంచాలు ఇచ్చినవారికి పాడి కుండల వంటి డెల్టాప్రాంతాల్లో ఉద్యోగాలు; లేనివారికి కంతరగిరి మన్యాలు; పొట్టపేర చిన్న ఉద్యోగులకు చప్రాసీలకు రిట్రెంచిమెంటు; ఉన్నత పదవులో ఉన్న వారికి రక్షణలు; అందువలన ఈ అవినీతి వల్ల ప్రభుత్వ యంత్రాంగం నేడు ఘోరంగా కుళ్ళిపోతూంది.

ఒకవైపున ప్రాజెక్టులకు డబ్బులేక నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. కాని మరోవైపు అవినీతి, లంచగొండితనం, దుబారాల వల్ల లక్షలకు లక్షలు గంగపాలౌతున్నాయి.

దిగువ సీలేరు ప్రాజెక్టులో జరుగుతున్న ఈ అవినీతి, ఆశ్రిత పక్షపాతాలపై ప్రభుత్వం వెంటనే ఉన్నతాధికార కమిటీని నియమించి విచారణ జరుపుతుందా?

ఒకవైపున ప్రాజెక్టుల నిర్మాణానికి డబ్బు కొరత : కాని మరోవైపున ప్రాజెక్టుల్లో లక్షలకు లక్షలు స్వాహా అయిపోతున్నాయి ఇందుకు దిగువ సీలేరు ప్రాజెక్టులో నేడు సాగిపోతున్న ఆశ్రితపక్షపాతం దుబారా, దుర్వినియోగాలు మరొక తాజా ఉదాహరణ. ఈ ప్రాజెక్టులో ఇవి తారాస్థాయినందుకున్నాయి సిమెంటు కొనుగోలులో, రవాణాలో అధికారుల అలక్ష్యంవల్ల లక్షలకొలది రూపాయల విలువచేసే సిమెంటు గడ్డకట్టి; చెడిపోయింది చెడిపోగా టన్నులకొద్దీ దొంగతనంగా అమ్ముకోవడం, స్వంత ప్రయోజనాలకు తరలించడం సాగిపోతోంది. అనేకరకాల వస్తువుల కొనుగోలులో విడిభాగాల కొనుగోలులో, ఉద్యోగ నియామకాల్లో విపరీతమైన ఆశ్రిత పక్షపాతం, అవినీతి దుబారా జరుగుతున్నాయి

అధికారులు ఎంత గుడ్డిగా ఉన్నారంటే ఒక బూటకపు కంపెనీ ఒకే ఒక ఎక్స్‌వేటరు యంత్రాన్ని దిగువ సీలేరు ప్రాజెక్టు, శ్రీశైలంప్రాజెక్టులకు ఒకేసారి అమ్మి ఉభయుల నుండి రు 6½ లక్షలు డబ్బు కాజేసినట్లు తెలుస్తూంది

ఇరిగేషన్ పథకాల అమలుకై డిమాండ్

అదిలాబాద్ తాలూకా కమ్యూనిస్టు మహాసభ తీర్మానం

అదిలాబాదు డిసెంబరు 19

అదిలాబాద్‌జిల్లా, అదిలాబాద్ తాలూకాలో సాతనాల, చుంచుగడ ప్రాజెక్టులను జైనతీ, తరిసీ మున్నగు ఇరిగేషన్ పథకాలను వెంటనే అమలు జరపాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్ చేసింది.

అదిలాబాద్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ ఈ నెల 8, 9 తేదీలలో తరిసీ గ్రామంలో జరిగింది. శ్రీ జక్కుల నారాయణ పార్టీ నిర్మాణాన్నిగురించి నివేదిక సమర్పించారు.

శ్రీ కస్తాల రాంకిష్టు ప్రపంచ, జాతీయ అంతర్రాష్ట్రీయ పరిస్థితులపై నివేదిక ఇచ్చారు.

అనంతరం తాలూకా సమస్యలపై మహాసభ ఈ క్రింది తీర్మానాలు చేసింది.

అదిలాబాద్ తాలూకాలో నదులుసరస్సులు నీటి వనరులుగా ఉన్నప్పటికీ, నీటి ఉపయోగానికి ప్రభుత్వం మొదటి అంచనాలు తయారు చేసికూడా ఆ పథకాలను ఇంతవరకు అమలు జరపనందుకు ఈ మహాసభ నిరసించింది.

సాతినాల, చుంచుగడ, ప్రాజెక్టులను జైనతీ, తరిసీ తదితర నీటి పారుదల పథకాలను వెంటనే అమలులో పెట్టాలని ఈ మహాసభ డిమాండు చేసింది.

ధరల పెరుగుదలను అరికట్టి వ్యవసాయ కార్మికుల ఆదాయం పెంచుటకు కనీస వేతనాలచట్టం అమలుజరపాలని డిమాండు చేసింది.

తాలూకాలో రాకపోకల సౌకర్యాలను పరుగుపర్చి కరంజి తరిస్ అర్లికవన్‌రోడ్డును నిర్మించాలని, అదిలాబాద్ రోడ్లను బాగు చేసి వెడల్పు పెంచాలని డిమాండు చేసింది.

ప్రభుత్వ భూములపై సీవల్‌వర్తీని రద్దు చేయాలని, ఫారెస్టు భూములను సాగుదార్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండుచేసింది.

తెలంగాణా విద్యార్థులపై ట్యూషన్ ఫీజుల పెంపకాన్ని ఈ మహాసభ నిరసించింది

అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయాలని కోరింది.

తదనంతరం 9 వ తేదీరాత్రి జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు జక్కుల నారాయణ, కస్తాల రాంకిష్టు ప్రసంగించారు. ఎల్లన పరమేశ్వరయ్య దళం బుర్రకథ చెప్పారు. ఈ బహిరంగసభకు 15 వందలమందికి పైగా ప్రజానీకం హాజరయ్యారు.

తూర్పు గోదావరిజిల్లా పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల వార్షిక సభ

అమలాపురం, డిసెంబరు 19

తూర్పు గోదావరిజిల్లా గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల తృతీయ వార్షికసభ ఈ నెల 10 వ తేదీన ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో ఉత్సాహవంతంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రభృతులు మహాసభకు హాజరయ్యారు.

నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. వెంకటరాజు, కార్యదర్శిగా ఆర్. ఎస్. వి. దేవ్, సహాయ కార్యదర్శిగా శ్రీ డి. సూర్యారావు, కోశాధికారిగా శ్రీ కె. విశ్వనాథం. మరో 13 మందితో కార్యవర్గం ఎన్నికైంది.

వ్యాఖ్యలు-విమర్శలు

మంచినీళ్ళ ప్రాయంగా వెచ్చిస్తున్న "దరిద్ర నారాయణుల" సొమ్ము!

కేంద్ర మంత్రివర్గంలో 54 మంది మంత్రులలో అధికార గృహాల్లో నివసిస్తున్న 26 మంది మంత్రులు నెలకు వాడుతున్న విద్యుచ్ఛక్తి, నీరు అందుకయ్యే వ్యయం గురించిన వివరాలను ఇటీవల ప్రకటించారు

అందులో శ్రీ చావన్ నెలకు రు 500 విద్యుచ్ఛక్తి, నీరు వాడుకున్నారట. పరిశ్రమలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్‌కు కేవలం విద్యుచ్ఛక్తికే 500 అవుతూంది.

ఇలాగే తక్కిన స్థాయిల్లో మంత్రుల యిళ్ళలో విద్యుచ్ఛక్తి, నీరు ధారాళంగా ప్రవహించుకున్నాయి.

విచిత్రమేమంటే వేలకు వేల జీతాలు, ఎలవెన్సులు తీసుకునే మంత్రులకు వారు వాడుకున్నంతా ఉచితంగా విద్యుచ్ఛక్తి నీరు ఎందుకు అనుమతించాలో తెలియదు!

1952 నాటి చట్టం ప్రకారం నీరు ఈ విధంగా ఉచితంగా వాడుకోవచ్చునట! ఇందుకు ఏ విధమైన పరిమితులు లేవు.

అయితే ఒక "పెద్దమనుషుల ఒప్పందం" లాంటిది మంత్రివర్యులు తమంత తాము చేసుకున్నారట. అదిఏమంటే సంవత్సరానికి 2400 అంటే నెలకు రు. 200 మేరకు మాత్రమే ఉచితంగా వాడుకోవాలని, మిగిలిన దానికి డబ్బు చెల్లించాలనిన్నీ. ఆ విధంగా ఎంత ఎంత చెల్లించుకున్నారో చెల్లించడం లేదో ఆ వివరాలు కూడా ప్రభుత్వం ప్రకటించితే బాగుండేది. కాని ఆ వివరాలు లేవు

దేశంలో ప్రజలందరికి ఒంటి నిండా బట్ట లభించేంతవరకు చొక్కా తొడగనని ప్రతిజ్ఞచేసి అంగ వస్త్రాన్నే ధరించిన గాంధీజీకి వారసులమని చెప్పుకొనేవారు ఏ కనీస రేటునైనా చెల్లించకుండా ఉచితంగా విద్యుచ్ఛక్తిని నీటిని వాడుకోవటమే ఒక దారుణం : దానికి పరిమితి అంటూ లేకపోవటం మరీ దారుణం. వోట్లకోసం ప్రజల ముందుకు రావడానికి వీరంతా గాంధీకి వారసులు; కాని గాంధీజీ చెప్పిన "దరిద్రనారాయణుల" సొమ్మును మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెట్టడానికి, సౌకర్యాలు ఉచితంగా అనుభవించడానికి మాత్రం లక్ష్మీపుత్రులకు వారసులు!

విద్యుచ్ఛక్తి. నీరు మొదలైనవాటికే సంవత్సరానికి వేలు అవుతూంటే గృహోపకరణాల పేరిట, అలంకరణలు, మరమ్మతుల పేరిట మంత్రుల యిండ్లకు ఎన్ని వేల లక్షలు అవుతున్నవో వేరుగా చెప్పనక్కరలేదు.

పొదుపు గురించి ఉపన్యాసాలు చెప్పే మంత్రులు - తమ స్వంత సౌకర్యాల విషయం వచ్చేసరికి ఎంత పొదుపుగా ఉంటున్నారో దీని బట్టి విదితమౌతూంది.

* * *

మంత్రులు గవర్నర్లు నివసించే యిళ్ళ, వాటి అలంకరణ సామాగ్రి కొనుగోళ్ళ గురించి పబ్లిక్ ఎక్కౌంటు కమిటీ ఆడిట్ నివేదికలు ఎప్పటికప్పుడు "గోల" పెడుతూనే ఉంటాయి కాని ఇవేవీ అరణ్య రోదనే! జరిగే దుబారా జరుగుతూనే ఉన్నదని ప్రతి సంవత్సరం బట్టి తెలుస్తూంది.

పాత మంత్రులు వెళ్ళి కొత్త మంత్రులు వచ్చే "పోనంకు"లో కుర్చీలు, సోఫాలు, టేబిల్సులు పాత సామాగ్రుల తరలించుకొని పోయేవారు; అవి పొందిన పోయాయని. "అత్యంతాధునిక"మైన అలంకరణలు. ఉపకరణలకు ఆర్డర్లు యిచ్చేవారు అనేకులు! అప్పుడు రకరకాల కంట్రాక్టర్లు. కంపెనీలకు కావలసినంత పండగే! కొన్ని కొన్ని సందర్భాల్లో ఒక్కొక్క మంత్రి ఇంటికి లేదా రాజభవనాలకు లక్ష రూపాయల మించి కొత్త "ఫర్నిషింగ్"లు అయిన ఉదాహరణలున్నాయి.

* * *

"యథారాజా :—" అన్నట్లు మంత్రుల వరవడినే ఉద్యోగులు అనుసరిస్తున్నారు ప్రభుత్వ ఖజానానుండి మంత్రులు తీసుకుంటే క్రిందిస్థాయిలకు వచ్చేకొద్దీ "నష్టము"ల రూపంలో ఉద్యోగులకు ఉచితంగా అన్నీ ముడుతూ ఉంటాయి. ఇటువంటి క్రింది ఉద్యోగులు ఆయా కాలంలో ఆయా కాలంలో ఉద్యోగులను వారితో పనిపుంచి వచ్చేవారిని పిండి, వసూలుచేస్తారు.

పోలీసులున్నతాధికారులు క్యాంపులకు వస్తే సబిన్‌స్పెక్టర్లు: మ్యాజిస్ట్రేట్లు ఇనస్పెక్టర్ల వస్తే హెడ్మాష్టర్లు వసూలుచేసి సప్లయిలు అందించాలి. ఇన్‌కమ్‌టాక్స్, సేల్స్‌టాక్స్ రివిన్యూ తదితర శాఖల ఉన్నతోద్యోగులకు సినిమా హాల్సులో షాపులలో, హోటళ్ళలో ఉచితాలు ఆవిధంగా "ఉచితాలు" యివ్వకపోతే రకరకాలైన తంటాలు చిక్కులు. కేసులు వగైరా.

ఈ విధంగా ప్రభుత్వ శాఖల్లో వ్యాపించి పోయిన అవినీతి, అక్రమార్జన పీకలు నేడు "విశ్వరూపం దాల్చి ఉన్నాయి, "ఉందుగర దంపులేకని" అన్నరీతిని సర్వాంతర్యామి వలె "నష్టములు" "ఉచితాలు" వ్యాపించి ఉన్నాయి స్వార్థపరవర్గాలు ప్రజలను ఒకవైపు కొల్లగొడుతూ మరోవైపు లంచగొండి ఉద్యోగులను ఆ విధంగా "మేపు"తూంటటం దారుణంగా [illegible]పోతోంది.

"ఉచితసౌకర్యాలకు" తామే వరవడిపెడుతున్నమంత్రివర్యులు ఈ, అవినీతి దండకారణ్యాన్ని ఛేదించగలరా? యథోచితంగా ఈ అవినీతిని మరింత దట్టంగా మాత్రమే పెంచుతున్నారని విద్యుచ్ఛక్తి నీటి సరఫరా బిల్లులను బట్టి స్పష్టమవుతూంది.

కమ్యూనిస్టుపార్టీకి కొత్త శాఖ

కంతంరాజు కొండూరులో

గుంటూరు, డిసెంబరు 13

గుంటూరు తాలూకా కంతంరాజు కొండూరులో ఈనెల 13 వ తేదీన కొత్తగా కమ్యూనిస్టుపార్టీశాఖ నిర్మాణం జరిగింది.

గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ అవసరాన్ని గుర్తిస్తూ 10 మంది సానుభూతిపరులు కార్యదర్శిగా కొంపియాం ప్రకాశంను ఎన్నుకున్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ బొల్లం శివారెడ్డి హాజరైనారు.

బంజరు సాగుదార్లచే ఎట్లాలైనా దరఖాస్తులు పెట్టించాలని, ఒక విశాలాంధ్ర ప్రతిని తెప్పించాలని, వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణం కావించాలని, సమావేశం నిర్ణయించారు.

రాజమండ్రి కమ్యూనిస్టు పార్టీ శాఖా మహాసభ

ఈనెల 15 వ తేదీన ఇక్కడ 21, 22వ వార్డుల కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శాఖ కార్యదర్శిగా శ్రీ దంపా చంద్రరావును ఇంకా ఏడుగురితో ఒక కమిటీ ఎన్నుకున్నారు.

రేడియో

శుక్రవారం డిశంబరు 22
శక 1889 * పుష్య 1

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం. శుభోదయం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా 6.45 సూక్తిముక్తావళి: 6.50 బజారుధరలు; 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము 7.30 సుబద్ధ సంగీత్: 8.00 ఆం. వా 8.15 హిం. వా: 8.30 ప్రసారసమాప్తి.

11.45 ప్రాథమిక పాఠశాలలకు. 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, 2.01 చిత్రతరంగిణి 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 గ్రాం. వా: 6.15 లలిత సంగీతం; 6.30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం: 7.00 తె. వా: 7.15 పంట సీమలు: 7.45 సంగీతోత్సవము: 8.50 ఈరోజు పార్లమెంట్: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 సంగీతోత్సవం: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం-మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా 7.15 గాంధీ మార్గము: 7.40 విరామ సంగీతం, 7.45 సూక్తిముక్తావళి: 7.50 బజారుధరలు: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

11.45 ఢి. రిలే: 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 ఢి. రిలే: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - వాద్యసంగీతం: 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆం. వా: 6.05 గ్రాం. వా: 6.15 గ్రాం. వా - ఉర్దూ: (హైదరాబాద్ - కడప మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట 7.30 పరిచయము - శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 7.45 సంగీతోత్సవము: 8.50 ఈరోజు పార్లమెంటు: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 సంగీతోత్సవము 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణసూచన, జన గణ మన - సమాప్తి.

కడప

383.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారము మాత్రం
సా॥ 5.55 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై)
సా॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 షేక్ దావూద్-తబలా 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్: 2.30 అంబాదాన్ ఆప్కే - ఖమూర్: 3.00 సమాప్తి.

రాత్రి. 8.00 బేగం అక్తర్ - ఠుమ్రీ: 8.45 జానపద గేయాలు: 9.00 ప్రసంగము (హిందీ): 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలి గీతం: 7.30 ఇష్టగోష్ఠి: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలో సై)
[సా॥ 5.30 నుండి 6 05 వరకు
60.98 మీటర్లపై గూడా]

సాయంత్రము: 5.30 ఆంగ్లం: 6.00 ఆం. వా: 6.05 [illegible]: 6.15 స్థానిక ప్రకటనలు. వాణిజ్యవార్తలు. కార్యక్రమ వివరణ: వాతావరణ సూచన: 6.30 రేడియో నాటక గీతాలు: గానలహరి: 7.00 తె. వా: 7.15 సంగీతోత్సవం 8.00 నాటకము (తమిళం). 8.45 విరామసంగీతం: 8.50 ఈ రోజు పార్లమెంట్: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన ప్రసార సమాప్తి.

ప్రజాసంఘాల నిర్మాణ ప్రతిష్టతకు దీక్ష

నల్లగొండ తాలూకా కమ్యూనిస్టు మహాసభ కార్యక్రమం

కస్తాల, డిసెంబరు 18

ప్రజా సంఘాలను పటిష్టవంతంగా నిర్మించేందుకు నల్లగొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ కార్యక్రమం గైకొన్నది

1967 డిసెంబరు 11, 12 తేదీల సోమ, మంగళవారములు నల్లగొండతాలూకా కస్తాల గ్రామములో నల్లగొండతాలూకా కమ్యూనిస్టు పార్టీ 6వ మహాసభ అత్యంత ఉత్సాహ వాతావరణములో జరిగినది.

కస్తాల గ్రామములో నాలుగు అమర వీరుల ద్వారాలు నిర్మించి గ్రామమంతా ఎర్ర జండాలతో, తోరణాలతో కమ్యూనిస్టు పార్టీ నినాదాలుగల బ్యానర్లతో అలంకరించారు. తాలూకా నాయకులు శ్రీయుతులు మెందు రామచంద్రారెడ్డి జోగు రంగనాయకులు నాయకత్వంతో కస్తాల గ్రామ పార్టీ శాఖవారు ఈ మహాసభ ఏర్పాట్లను చాల చక్కగా ఏర్పరచారు

ప్రతినిధుల మహాసభ హాళ్లు

ఇందులో ప్రతి గ్రామశాఖ ప్రతినిధులకు ప్రత్యేకముగా కూర్చుండుటకు ఏర్పాట్లు, అధ్యక్షవర్గం, సారథ్య సంఘం, స్త్రీ ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు గల [illegible]లతో సొంపుగా అలంకరించారు.

సుమారుగా 300 మంది భోజనము చేయుటకు ప్రత్యేక భోజనశాల ఏర్పాటు చేశారు ప్రతినిధులకు, సౌహార్ద్ర ప్రతినిధులకు వేర్వేరుగా బసలు ఏర్పాటుచేశారు.

తాలూకాలోని దాదాపు అన్నిగ్రామశాఖల నుండి 230 మంది ప్రతినిధులు 50 మంది సౌహార్ద్ర ప్రతినిధులు మొత్తం 280 మంది ఈ మహాసభలో పాల్గొన్నారు

జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆవుల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బి ధర్మభిక్షం పర్యవేక్షణలో ఈమహాసభ జరిగినది.

మొదట దాదాపు 1000 మందితో అమరజీవి కా మెడ్ అంజిరెడ్డి నగర్లో అమరజీవి స్థూపము వద్ద తాలూకా సమితి కార్యదర్శి శ్రీ లక్ష్మారెడ్డి ఎర్రజండా ఎగురవేశారు. ఈ సందర్భంలో మొదట తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ మెందు రామచంద్రారెడ్డి అమరవీరుల స్థూపము గురించి ఎర్రజండా ఎగురవేసే ఉద్దేశాన్ని గురించి వివరించారు. 1965 సెప్టెంబరు 17వ తేదీన కస్తాల గ్రామకమ్యూనిస్టుపార్టీ కార్యకర్త ఐన అమరజీవి కామ్రేడ్ అంజిరెడ్డి నల్లగొండ పట్టణమునకు వెళ్లుచుండగా కాంగ్రెసు గూండాలు నల్లగొండ పట్టణ పొలిమేరలో కాపుకాచి పట్టపగలు హత్య చేసినారని యం. రామచంద్రారెడ్డి వివరించారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఒక నిమిషం మౌనంవహించారు.

తాలూకా మహాసభ కార్యక్రమాన్ని నడుపుటకు శ్రీయుతులు వి. రాంరెడ్డి (అన్నె[illegible])జే. రంగనాయకులు, సుంకం అచ్చాలు ముగ్గురితో అధ్యక్ష వర్గాన్ని ఎన్నుకున్నారు.

తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, జి నారాయణరావులతో సారథ్య సంఘాన్ని ఎన్నుకున్నారు

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ఆవుల రామచంద్రారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించి, నేడు మావో భక్తుల,మార్క్సిస్టుల దేశ వ్యాప్తంగా, రాష్ట్ర జిల్లాలవారిగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై వారి కర్తవ్యము ఎలా చూపిస్తున్నదీ సవివరముగా వివరించారు.

జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ బి. ధర్మభిక్షం భారత కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని, ప్రజాసంఘాల నిర్మాణాన్ని గురించి వివరించారు.

తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీలక్ష్మారెడ్డి గత మహాసభనుండి నేటివరకు తాలూకాపార్టీ రాజకీయ, నిర్మాణపరిస్థితులపై ఆత్మవిమర్శ సహితంగా నివేదికనువివరించారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ మెందు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ గతమహాసభ 1964 లో వల్లాల గ్రామంలో ఇదికాలంలో జరుపుకున్నాం కాని ఆరోజు ఎదురున్న కామ్రేడ్ అంజిరెడ్డి ఈరోజు లేడు. మనందరికి తెలుసు ఆ మహాసభకన్న ఈమహాసభ 1967లో రెండింతల ప్రతినిధులతో జరుపుకున్నాం అంజిరెడ్డి పోయిన పిదప మా గ్రామశాఖ పార్టీ లేకుండా పోతుందని ఎవరైతే ఆశించి హత్య చేశారో దానికివిరుద్ధంగా మూడింతలు పార్టీ అభివృద్ధి అయిందని చెప్పుతూ మన తాలూకా గత మహాసభలో 15 మందితో తెలంగాణా విప్లవములో రాటుతేలినవారితో తాలూకా కార్యవర్గాన్ని ఎన్నుకున్నాం. కాని పార్టీ ఎన్నిసార్లు పిలుపు యిచ్చినా ఎవరూ కదిలి ప్రజా ఉద్యమాలు తీసుకొని పనిచేయలేదు అందువలన పార్టీ నిర్మాణరీత్యా చాలా దెబ్బతిన్నది.

ఈ మహాసభలో గట్టిగా విశ్వాసముగా కదిలి పనిచేసే యువకులను. కొత్త కార్యదర్శులను క్రొత్తగా ప్రమోటు చేసి పార్టీ యంత్రాంగాన్ని నడుపుటకు ముందుకు రావాలని మహాసభ ప్రతినిధుల నుద్దేశించి గత చరిత్రను ఉదహరించి సవివరముగా వివరించారు. ఈ చర్చలో అన్ని శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

తీర్మానాలు

తాలూకాలో కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం సత్వర సహాయం అందించాలని ఈ మహాసభ డిమాండ్ చేసింది.

ఐక్యసంఘటన ప్రభుత్వాలను కూల ద్రోయుటకై కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం జరుపుతున్న ఘాతుక చర్యలను ఈ మహాసభ నిరసించింది,

తెలంగాణా విద్యార్థుల సమ్మెను బలపరుస్తూ, హెచ్చించిన ట్యూషన్ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేసింది.

కాలినడకన విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపు మున్నగు కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయించింది

ప్రతి గ్రామంలోను విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని డిమాండ్ చేసింది

సారథ్యసంఘం తరఫున నూతన తాలూకా సమితికి 25 మందితో వుండాలని ప్రవేశ పెట్టుట జరిగినది. మహాసభ 25 మందితో వుండాలని ఆమోదించినది. 25 మందికిగాను 22 పేర్లు ప్రతిపాదించినది. తక్కిన్న ముగ్గురిని సమితికి కోఆప్టు చేసుకొనుటకు అధికారం యివ్వవలసినదిగా మహాసభను సారథ్యసంఘం కోరింది. సారథ్యసంఘం ప్రతిపాదించిన 22 పేర్లు మహాసభ ఏకగ్రీవముగా ఆమోదించినది. ముగ్గురిని కోఆప్టు చేసుకొనుటకు మహాసభ నూతన సమితికి అధికారం ఇచ్చినది

యాదాపేటలో జరగనున్న జిల్లా మహాసభకు 10 మంది ప్రతినిధులను (డెలిగేట్సును) ఎన్నుకున్నది.

కార్యవర్గం:. 9 మందితో నూతన తాలూకా కార్యవర్గం వుండాలని ఆమోదించి, 8 మందిని ఏకగ్రీవముగా ఎన్నుకున్నది. ఒకరిని తమంతట కోఆప్టు చేసుకొనుటకు సమితికి అధికారం ఇచ్చినది

శ్రీ పి. లక్ష్మారెడ్డి కార్యదర్శిగా, శ్రీ మెందు రామచంద్రారెడ్డి సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు పి. లక్ష్మారెడ్డి, యం. రామచంద్రారెడ్డి, జే రంగనాయకులు, పి. రాంరెడ్డి, పి. రామన రంగారావు, జి నారాయణరావు, కి రంగారావు, సుంకం అచ్చాలు ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. మహాసభకు సంపూర్ణ సహకారం అందజేసిన ఆహ్వానసంఘం తరపున శ్రీ మెందు రామచంద్రారెడ్డి మహాసభకు విరాళాలు యిచ్చిన దాతలకు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతినిధులకు అన్ని రకాలుగా సహకరించిన వ్యక్తులందరికి మహాసభను ముగిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

బహిరంగ సభ

డిసెంబరు 12వ తేదీ రాత్రి కస్తాల గ్రామ పంచాయతి అధ్యక్షులగు శ్రీ మెందు రామచంద్రారెడ్డి అధ్యక్షతన కస్తాలలో గొప్ప బహిరంగసభ జరిగినది. సభకు 4000 వేల మంది హాజరైనారు.

బానుగోడు, రామచంద్రాపురం, ఉర్లపల్లి, గుండ్లపల్లి, సోమంపల్లి పట్టిగోడు మొదలగు గ్రామాలనుండి డప్పులు, సన్నాయిలు. కోలాటములతో వాయిద్యాలతో ఊరేగింపుగావచ్చి 1200 మందితో బ్రహ్మాండముగా పార్టీ నినాదాలతో ఎర్రజండాలు ధరించి, బ్యానర్లతో ఊరేగించారు. రాత్రి బహిరంగసభలో ఆవుల రామచంద్రారెడ్డి బి, ధర్మభిక్షం, పి. రాంరెడ్డి ఉపన్యసించారు మంగలపల్లి సర్పంచిరావు గారి దళంచే గొల్లసుద్దులు, పిట్టల దొరవేషాలతో వైజ్ఞానిక ప్రదర్శన లిచ్చారు. సభాధ్యక్షులు శ్రీ యం. రామచంద్రారెడ్డిగారి కృతజ్ఞతలతో రాత్రి 2 గంటలకు సభ ముగిసింది

విస్సన్నపేట ఉపాధ్యాయ సంఘానికి కానుక

మారిపాడు, డిసెంబరు 15

వాశిరెడ్డి శ్రీనివాసరావు విజయ కుమారికి జరిగిన వివాహ సందర్భంలో విస్సన్నపేట ప్రాథమికోపాధ్యాయ సంఘానికి రు 5/-లు కానుకగా వధూవరులు ఇచ్చారు.

సంఘ వ్యతిరేక చర్యలకు పోలీసుల ప్రోత్సాహం

ప్రభుత్వానికి తాడేపల్లిగూడెం పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభ విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 21

సారాయి దుకాణాలు, జూదగృహాలు: వ్యభిచార కేంద్రాల నిర్వహణను పరిరక్షిస్తూ అంత మొందించక, మద్దతునిస్తున్న పోలీసు అధికారుల లాలూచీ చర్యలను విమర్శిస్తూ, ఇటువంటి అరాచక చర్యలను అరికట్టాలని తాడేపల్లి గూడెం పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

వేల రూపాయిల నెలవారీ మామూళ్ళు పుచ్చుకుంటూ, సమాజాన్ని పీడిస్తున్న కేంద్రాలను ప్రోత్సహిస్తూ, ఈమధ్యనే జరిగిన ఒక యువకుని హత్యను పోలీసు అధికారులు సరియైన విచారణ జరపకుండా మరుగు పరచారని మహాసభ పేర్కొన్నది

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం, కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈ నెల 15న ఇక్కడ జరిగింది.

ఈ సభకు డాక్టర్ షరీఫ్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల నుండి 60 మంది ప్రతినిధులు హాజరైనారు.

పార్టీ నిర్మాణంపై, కార్మిక సంఘాల కార్యకలాపాలపై శ్రీ టి. వి. నరసింహారావు ఇచ్చిన నివేదిక చర్చల అనంతరం సమావేశ ఆమోదాన్ని పొందింది.

సమష్టి నిర్ణయాలను అపహాస్యం పాలుచేసి విచ్ఛిన్నకరమైన చర్యలకు తావియ్యకుండా వుండాలని శ్రీ నరసింహారావు సభికులకు ఉద్బోధించారు.

వ్యాపార కూడలియైన పట్టణానికి ప్రతి నిత్యం వస్తున్న అమాయకులు సారాయి, జూద వ్యభిచార కేంద్రాలకు బలియౌతున్న తీరును వివరిస్తూ, ఇటువంటి అఘాయిత్యాలు జరుగకుండా పటిష్టంగా తగు శ్రద్ధ వహించిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రామచంద్రారెడ్డి బదిలీఅయిన తరువాత ఈ అఘాయిత్యాలకు పాల్పడుతున్నవారిని అడిగేవారే లేకుండా పోయిందని మహాసభ ఆందోళనను వ్యక్తం చేసింది.

తొలుత మహాసభ అమరజీవులు శ్రీమతి [illegible] విమలాదేవి గనేరు మొదలగు వారల అకాలమరణం ఎడల గాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

రాష్ట్ర మహాసభ నిర్వహణకు ముఖ్యులైన 20 మంది కార్యకర్తలను పంపాలని తీర్మానించారు. 9 మందితో పట్టణ కమిటీకి నూతన కార్యదర్శిగా శ్రీ టి వి నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

(వి. వి)

ప్రభుత్వ భూములకు దత్త పుత్రుడు

నర్సంపేట తాలూకా క్యాదేపల్లి గ్రామ పట్వారి

నర్సంపేట, డిసెంబరు 17

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా క్యాదేపల్లి గ్రామ భూస్వామి, ఆరు గ్రామాలలో మాలీ పటేల్, పట్వారి గుమాస్తా పదవులను నిర్వహిస్తున్న రావుల లక్ష్మారెడ్డి ప్రభుత్వ భూములను కాజేసిన తంతంగం నేడు ఇక్కడికి తెలిసివచ్చింది.

రాజుపెల్లి గాజులగట్టు ఇంకా తదితర గ్రామాలలో నాయనివారు భూదానసమితికి దానం చేసిన భూమిలో 75 ఎకరాలను తన బంధువర్గానికి పట్టా గట్టారు.

ఈ విషయాన్ని భూదాన సమితి ప్రజలు తెలియజేస్తూ పట్టాలను రద్దు చేస్తూ భూదాన సమితి ఇతనికి నోటీసులు పంపింది

ఇతనికి క్యాదేపల్లిలో 20 ఎకరాల మాగాణి, 30 ఎకరాల మెట్టకలదు. అయినా ఈ పేరిట గ్రామంలో గల సర్వేనంబరు 7.14 11 తన పేర పట్టా ఉంచుకున్నాడు 24/1 నంబరుగల పొలం ఎకరాల బంధువుల పేరుమీద పట్టా ఉంచుకొనేందుకు ప్రయత్నిస్తున్నాడు ఇంకా ఆ గ్రామంలో సర్వే నెంబరు 101/1 307/. భూములు ఎల్లాయి కావలని వున్నవి గ్రామంలో ఆ భూములపై ఎన్నో సంవత్సరాల నుండి కబ్జాలోవున్న పేద రైతులను తొలగించుటకు ప్రాంతీయ భూస్వాములతో లాలూచీపడి ఈ పేద పేదలను యమ యాతనలకు పెడుతున్నారు

కావున ఇతని గుమాస్తా గిరిలను రద్దు చేసి న్యాయ విచారణ జరిపించాలని వరంగల్ కలెక్టర్కు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విస్సన్నపేట సమితి ఉపాధ్యాయుల రాయబారం

జిల్లా కలెక్టరు వద్దకు

విస్సన్నపేట డిసెంబరు 14

కృష్ణాజిల్లా కలెక్టర్, విస్సన్నపేట సమితి పర్యటనకు ఈ నెల 14వ తేదీన వచ్చిన సందర్భంలో విస్సన్నపేట బ్లాకు ప్రాథమికోపాధ్యాయ రాయబార వర్గం శ్రీ యం ప్రేమానందం అధ్యక్షతన జిల్లా కలెక్టర్ను కలుసుకొని ఉపాధ్యాయుల కష్టగాథలను వివరిస్తూ ఒక మెమోరాండమును సమర్పించారు

నవంబరునెల జీతములు ఇప్పించాలనీ, అత్యవసర వస్తువులకు రేషనింగ్ కార్డులు ఇప్పించాలనీ మధ్యాహ్నభోజన సామగ్రి రవాణాకు బాడుగలు ఇప్పించాలని కోరారు

జీతాల విషయంలో ఉపాధ్యాయులు పడుతున్న బాధను కలెక్టర్ సానుభూతితో చూసింది. ఆలస్యం జరుగకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సుందరమ్ గ్రామోద్యోగీయ కళాశాల వార్షికోత్సవం

విజయవాడలో

విజయవాడ డిసెంబరు 18

ఈ రోజు సాయంత్రం ఇక్కడి సుందరమ్ గ్రామోద్యోగీయ కళాశాల 13వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది

కళాశాల ప్రెన్సిపాల్ శ్రీ వెల్లంపాటి లక్ష్మీ నృసింహారావు కళాశాల అభివృద్ధిని సమీక్షిస్తూ కళాశాల భవన నిర్మాణానికై స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

పల్నాడు తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలి

తాలూకాకమ్యూనిస్టుపార్టీ మహాసభ విజ్ఞప్తి

గురజాల, డిసెంబరు 19

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి వెంటనే కరువు పనులు ప్రారంభించాలని పల్నాడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ విజ్ఞప్తి చేసింది

పల్నాడు తాలూకా 7వ కమ్యూనిస్టు పార్టీ మహాసభ గురజాలలో డిసెంబరు 9, 10 తేదీలలో జరిగింది, మహాసభకు ముందు వర్షం ముసురు పట్టినప్పటికి 44 గ్రామాలనుండి వందమంది ప్రతినిధులు హాజరయ్యారు. తాలూకా కమ్యూనిస్టునాయకులలో ఒకరు వృద్ధ కమ్యూనిస్టు అయిన శ్రీ పర్వతనేని రాజా జెండా ప్రతిష్టాపన చేశారు మహాసభకొరకు నిర్మించిన ప్రత్యేక పెండాల్లో మహాసభ ప్రారంభమైనది అధ్యక్షవర్గంగా తాలూకా కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీయుతులు దామెరకర్ల అప్పయ్య, పిడుగురాళ్ళ శాఖ కార్యదర్శి కామ్రేడ్ కాంపాటి మాలెక్ష, పట్టణ సహాయ కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు పేర్లను కార్యదర్శి ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. శ్రీయుతులు నాగిరెడ్డి అప్పిరెడ్డి, రాజా ఆజాం, నాయుడు, బ్రహ్మానందరెడ్డి, కోటేశం, అప్పయ్య సారథ్యసంఘంగా వుండాలని చేసిన ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించబడినది తదనంతరం ఆహ్వానసంఘం తరపున శ్రీ జి పిచ్చిరెడ్డి అడ్వకేట్ ప్రతినిధులకు స్వాగతం చెప్తూ మహాసభ ప్రతినిధులంతా ప్రజాశ్రేయస్సుకు కృషి చేయాలని విజ్ఞప్తిచేస్తూ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.

అమరజీవి కామ్రేడ్ రామాంజనేయులు యువకుని కాలంలో అకాల మరణం చెందిన అంతర్జాతీయ విప్లవ నాయకులకు గువేరా, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టరు రామమనోహర లోహియా కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు [illegible] మహిళా సంఘ నాయకురాలు [illegible] దేవి, రాష్ట్ర కార్మిక నాయకుడు కామ్రేడ్ బి నిఖిలేశ్వర్ కె.ఎల్.నరసింహం, ప్రముఖ న్యాయవాది డాక్టర్ రామచంద్రారెడ్డి జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీయుతుల న్యాయవాది కాసాని వెంకయ్య వెంకట (బాలరాజా, మార్క్సిస్టుపార్టీ సభ్యులు) కాంగ్రెసు గూండాలు కలిసి చేసిన దాడిలో హత్య కావించబడిన నడికూడె కామ్రేడ్ వంకాయలపాటి నాయుడు, వంశీరాములను [illegible] నంబూద్రిపాదు ప్రకటిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు. ప్రతినిధులంతా లేచి నిలబడి మౌనంగా నివాళి అర్పించారు

అనంతరం తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ యం అప్పిరెడ్డి మహాసభ రెండు రోజుల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు ఏకగ్రీవంగా ఆమోదించబడినది

తదుపరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ తరఫున కామ్రేడ్ ఎంపటి నాగిరెడ్డి రాజకీయ నిర్మాణ రిపోర్టును ప్రవేశపెట్టారు అంతర్జాతీయ పరిస్థితులు, జాతీయ పరిస్థితులు తాలూకాలో వివిధ రాజకీయ పార్టీలు, నాయకుల బలాబలాలు, తాలూకా ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజల జీవన పరిస్థితులు, ఈమధ్య కాలంలో పార్టీ నడిపిన ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, వివిధ ప్రజాసంఘాలు, వాటి నిర్మాణం - కర్తవ్యాలు, పార్టీ ఆర్థిక పరిస్థితులు, అను 8 భాగాలుగా విభజించి నివేదికను ప్రవేశపెడుతూ వివరించారు. చర్చలలో 22 మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. సుదీర్ఘమైన చర్చల అనంతరం వివిధ వర్గాలకు చెందిన ప్రజల జీవన పరిస్థితులు, కూలి రేట్లను పెంచిన కొత్త సవరణలతోనూ పంచాయతీ సమితులు గ్రామపంచాయతీలు, సహకార సంఘాలలో మనపార్టీ పాత్రను గురించి ఒక భాగం ప్రాయాలి అనే సూచనతో నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

వర్షం సంవత్సరంలోనే కామ్రేడ్ జి పిచ్చిరెడ్డి (అడ్వకేటు) పార్టీ హోల్టైమరు పోషణకుగాను సంవత్సరానికి రు 500 లు చెల్లిస్తానని. గురజాల కేంద్రంలో ఆఫీసు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగాయిస్తానని పార్టీకి దీక్షను చేస్తానని, భవన నిర్మాణానికి అవసరమైన కలప కూడా కొంత యిస్తానని హస్తధ్వానాల మధ్య ప్రకటించారు. అలాగే కామ్రేడ్ రామిరెడ్డి హోల్టైమరు పోషణకు సంవత్సరానికి రు 250/ లు దానం చేయడం, నడికోడి యంకెపల్లి, శేషుపల్లి, తదితర గురజాలవాసిగల గ్రామాల రైతులు ఉచితంగా రాయి తోలుతామని, కార్పెంటర్ కామ్రేడ్స్, దర్వాజాలు, కిటికీలు మొదలగు కర్రపనిని ఉచితంగా చేస్తామని గురజాల శాఖ కామ్రేడ్, ఆ పనివారందరికి ఉచిత భోజన ఏర్పాట్లు చేస్తామని హస్తధ్వానాల మధ్య ప్రకటించారు.

తాలూకా కార్యదర్శిగా కామ్రేడ్ ఎంపటి నాగిరెడ్డి, సహాయకార్యదర్శిగా కామ్రేడ్ దామెరకర్ల అప్పయ్యను, కమిటీ సభ్యులుగా అప్పిరెడ్డి ఆజాం, రాజా వలి బ్రహ్మానందరెడ్డి కోటేశం రామాంజనేయులు భూంపటి వీరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆహ్వానితులుగా కామ్రేడ్ భద్రయ్యను మొత్తం 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా మహాసభకు ప్రతినిధులుగా 18 మందిని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తర్వాత కామ్రేడ్ జి వి నారాయణరావు అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులపై వివరంగా రిపోర్టు ఇచ్చారు. మహాసభ రెండురోజులపాటు వర్షంవల్ల అనేక ఇబ్బందులు కల్గినప్పటికీ ప్రతినిధులకు ఉచిత భోజన వసతులను. కాపీ ఫలహారములను ఏర్పాటుచేసి మహాసభ నిర్వహణకు అన్ని ఏర్పాటుచేసిన గురజాల శాఖ కామ్రేడ్స్ కు మహాసభ ఏర్పాట్లలో పాల్గొన్న వారి సభ్యులు నాయకులందరికీ తాలూకా కమిటీ అభినందనలు తెలియజేసింది.

ఉద్యమ పునాది వృద్ధికి పార్టీ పెరుగుదలకి అను కూలంగా యువకా అనేక గ్రామాలలో పార్టీ విస్తరింప చేయాలనే దీక్షను ప్రతినిధులంతా వెలిబుచ్చారు.

తీర్మానాలు

పల్నాడు తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువుపనుల క్రింద రోడ్లు, కాలువలు, చెరువులు ఎక్కువ మరమ్మతుల పనులను ప్రారంభించాలి రైతాంగానికి వడ్డీ లేని తక్కావీ ఋణాలు మంజూరు చేయాలి. పాత అప్పుల వసూళ్లను, భూమి శిస్తు బ్యాంకు అప్పుల వసూలు, సంస్థాన అప్పుల వసూళ్లను వాయిదా వేయాలి.

నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రధాన నిర్మాణం అనుకున్నకాలం ప్రకారం పూర్తి కాలేదు. కాల్వలలోని పూడిక తీయుట ఉచితం. ఎత్తిపోతల పథకం 6½ జూన్ నెలనాటికే పూర్తి చేయాలి వెల్దుర్తి మాచర్ల గ్రామాలకు కుడి కాల్వను దక్షిణంగాపుండే నాగులవరం అవకాశాలులేని గ్రామాల మాధ్యమాలకు కుడి కాల్వ నుంచి లిఫ్ట్ ఇరిగేషను ద్వారా నీటిసరఫరా చేయాలి.

బంజర్లను ఈ సంవత్సరాంతంలోగానే పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఇప్పటివరకు యీ తాలూకాలో ఏమీ మంజూరు చేయలేదు వెంటనే అన్ని రకాల బంజర్లు సాగుచేసుకునే పేద ప్రజలకు పట్టాలు యివ్వాలి భూవసతి కల్గిన రైతుల ఆక్రమణలోవున్న బంజరునుండి హెచ్చు భాగం తొలగించి భూమిలేని నిరుపేదలకు వెంటనే మంజూరు చేయాలి. అలాగే ప్రభుత్వ బంజర్లలో యిండ్లు వేసుకున్న పేదలకు యిండ్ల స్థలాలు మంజూరు చేయాలి

తాలూకాలో ఇరిగేషనుపుంచి సాగుకు లాయకైన పేలాది ఎకరాల పోరంబోకు బంజర్లను భూమిలేని నిరుపేదలకు మంజూరుచేసి వ్యవసాయ కార్మికులలో వచ్చిన నిరుద్యోగాన్ని తగ్గించుటకు అధికారులోత్సాహం కల్గించాలి

ఈ సంవత్సరం తాలూకాలో సంభవించిన కరువు పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాల కొరత ఏర్పడి తీవ్రమవుతున్నది కాబట్టి ప్రతి పంచాయతీకి ఒకచౌక డిపో పెట్టి సరసమైన ధరలకు బియ్యం సప్లయి చేయాలి

సాగర్ కాల్వల ఒక గట్టున ధారులు వేయాలి మాచర్లనుండి రోడ్లను వేసేందుకు ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీచేయాలి.

దాచేపల్లి నుండి ముత్యాలంపాడు, తంగెడ రోడ్డు వేయవలెను. మీసుకాసల్లు వరకు వేసిన దింగుకోడ్డుకు కొంత దూరము మట్టి పోసి నిర్మించుటకుతగు నిధిని. కార్యం సీమవాదులు పనను ఆ సంపూర్తిగా ఉన్నందువలను, ఎప్పటికప్పుడు సీమ వివిధ ప్రజలు. బండ్ల రాకపోకలకు చాలా యిబ్బందిగానున్నది. గాన రోడ్డును పూర్తి చేయాలి.

సిమెంటు అమ్మకం రవాణాలో లేదని అనే నెపముతో మాచెర్ల తాలూకాలో సిమెంటు ఫ్యాక్టరీ పెట్టేటందుకు పూనుకొని అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పందలాది పర్మనెంటు పనివారలను పర్మనెంటుగా మార్చక తొలగించడాన్ని ఈ సభ తీవ్రంగా ఖండిస్తున్నది.

ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకొని తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకొని వెట్టిచాకిరీ సమస్య వర్కర్లు తీసికోవాలి.

ఇంకో తీర్మానంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు జరుపుతున్న దాడులను నిరసిస్తూ వెంటనే వియత్నాంపై అమెరికా సామ్రాజ్యవాదులను ఇండోచైనానుండి ఉపసంహరించాలని,

తెలంగాణా ప్రాంతాలలోని విద్యార్థులు జరుపుతున్న పోరాటాన్ని బలపరుస్తూ వారి కోర్కెలను ప్రభుత్వం వెంటనే అంగీకరించాలని.

బెంగాల్, పంజాబురాష్ట్రాలలోని ఐక్యసంఘటన ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసినందుకు కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ 3 తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

లోపభూయిష్టమైన సర్వేశాఖ నిబంధనలు

తక్షణం మార్చాలని గుంటూరుజిల్లా సర్వే ఉద్యోగుల మహాసభ డిమాండ్

గుంటూరు డిసెంబరు 19

లోపభూయిష్టమైన సర్వేశాఖ నిబంధనలను మార్చాలని. ఆ శాఖలో ప్రస్తుతం అమలుజరుగుతున్న అనాగరిక పద్ధతులకు స్వస్తి చెప్పాలని ఇటీవల ఇక్కడ జరిగిన గుంటూరుజిల్లా సర్వే ఉద్యోగుల మహాసభ డిమాండ్ చేసింది.

గుంటూరు జిల్లా సర్వే ఉద్యోగుల మహాసభ ఈనెల 10వతేదీన ఇక్కడ రవీట్యుటోరియల్ కాలేజీలో శ్రీ వై. దేవసహాయం అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఎన్ జి వో. సంఘ అధ్యక్షులు శ్రీ పి అంజనేయులు సభను ప్రారంభించారు.

సర్వే శాఖలో అనాగరికమైన కాలం చెల్లిన విధానాలు అవలంబింప బడుతున్నాయనీ వీటికి స్వస్తి చెప్పేందుకుగాను సమిష్టి ఉద్యమం అవసరమనీ శ్రీ పి. అంజనేయులు ఉద్ఘాటించారు.

1903 లగాయితు నేటివరకూ రాష్ట్రవ్యాపితంగా సర్వేయర్లకు రావలసిన జీతాల బకాయి లక్షలకు చేరిందని తత్పర్యవసానంగా వేతనాలు పెరుగక చాలామంది సర్వే ఉద్యోగులు అతి నికృష్ట జీవితము గడపవలసి వస్తున్నదని ఆయన హెచ్చరించారు.

లోయర్ డివిజన్ క్యాడర్లో ఉన్న డిప్యూటీ సర్వేయర్లు సర్వేయర్లు. డ్రాఫ్ట్మెన్లను రాష్ట్రవ్యాపితంగా బదిలీచేయుటం. తక్షణ వ్యవధిలో ఎక్కువ ప్రదేశాలకు బదిలీ చేయుటం అన్యాయమని. దీనివల్ల సిబ్బంది నష్టపడటమేగాక, ప్రభుత్వానికి, ప్రజానీకానికి సైతం నష్టం వాటిల్లుతున్నదని స్పష్టం చేశారు.

లోపభూయిష్టమైన పద్ధతులకు స్వస్తి చెప్పాలని. సర్వే ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను సాధించడానికి యూనియన్ అహర్నిశలు కృషి చేస్తుందని స్పష్టీకరించారు.

అనంతరం రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఎబ్బాళిరామయ్య ప్రసంగిస్తూ వేతనాల స్కేళ్ళ విషయంలో ప్రభుత్వం పెద్ద ఉద్యోగులఎడ్ల ప్రవర్తించిన పక్షపాత విధానాన్ని వివరించారు.

600 మంది రిట్రెంచ్ మెంట్

ప్రభుత్వం పొదుపు పేరుతో గత సంవత్సరం సర్వేయర్లను. డ్రాఫ్ట్మెన్లను, దాదాపు 6 వందల మందిని అన్యాయంగా రిట్రెంచ్ చేసిన సందర్భంలో జాయింట్ ఎటాల్ స్కీము అమలు జరిపి వీరికి తిరిగి ఉపాధి కల్పించడానికి యూనియన్ చేసిన కృషిని వివరించారు.

కేంద్ర కమిటీత్వం సాధనకై ఉద్యమం సాగిస్తున్న జేఏసీ సంస్థలో కలిసి సంయుక్త కార్యాచరణ సమ్మెలో భాగస్వామిగా సర్వే ఉద్యోగుల యూనియన్ పని చేస్తున్నదని వివరించారు.

సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి సత్యనారాయణ. శ్రీ యస్ యస్. వి. తిమోతి ప్రభృతులు మహాసభలో సందేశాలు నిచ్చారు

నూతన కార్యవర్గం ఎన్నిక

తదనంతరం జిల్లా సంఘ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడుగా శ్రీ వై. దేవ సహాయం, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఆర్. ఇబ్రహీం, కార్యదర్శిగా శ్రీ యస్ కన్నయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ యమ్ కె జగన్నాధం, శ్రీ కె యతిరాజులు, కోశాధికారిగా శ్రీ ఆర్, సీతారాములు ఎన్నికయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మరో 6 గురు ఎన్నికయ్యారు.

గుంటూరు తాలూకా సంఘ ఎన్నికలు

జిల్లా మహాసభకు ముందు గుంటూరు తాలూకా సర్వే ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీపి వెంకటాచలయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ బి శాంతయ్య, కార్యదర్శిగా శ్రీ బి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ పి ఆర్. యస్. మణియన్. కోశాధికారిగా వి. వి. కృష్ణాచార్య ఎన్నికయ్యారు. మరో 6 గురు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది.

బందరు డివిజన్

కృష్ణాజిల్లా బందరు డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘ సమావేశం ఈనెల 12న శ్రీ వెంకటాద్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. అంజనేయులు ప్రసంగిస్తూ సంఘ కార్యక్రమాన్ని వివరించారు

అనంతరం జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ కె వెంకటాద్రి ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. మురళీధరయ్య, కార్యదర్శిగా శ్రీ కె వెంకటేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ ఎ అప్పారావు మరో నలుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

గుడివాడ డివిజన్

కృష్ణాజిల్లా గుడివాడ డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘ సమావేశం ఈనెల 13న శ్రీ కె వి. పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది

రాష్ట్ర సర్వే ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ పి అంజనేయులు సమావేశంలో పాల్గొని సంఘ నిర్మాణాన్ని గురించి వివరించారు.

తదనంతరం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా శ్రీ పి. నారాయణరావు ఉపాధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కార్యదర్శిగా శ్రీ యస్.పుష్పరాజ సహాయ కార్యదర్శిగా శ్రీకాశా వెంకటేశ్వరరావు,కోశాధికారిగా శ్రీ చెరుకూరి రామమోహనరావు,

కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఆర్. విద్యానంద యస్. హాంఫ్రీ, తటవాది వెంకటేశ్వర్లు, దేవరపల్లి మల్లికార్జునరావు ఎన్నికయ్యారు.

తడ ఫిర్కా బంజర్ల పంపకంలో జాప్యం

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

సూళ్లూరుపేట, డిసెంబరు 18

నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట తాలూకా కొని అక్కంపేట, గ్రద్దగుంట, కొండూరు, వల్లిపాలెం, గొల్లలమూడు, బాటబేడు, వెంకటాపురం, కొండెంటు మొదలగు గ్రామాల వ్యవసాయ కార్మికులు వందల కొలది లీజు ఆక్రమణలకు అసైన్మెంటు పట్టాల నిమిత్తం దరఖాస్తులు దాఖలు చేసుకొని యున్నారు. నెలలు, సంవత్సరములు గడచినప్పటికినీ ఇంతవరకు విచారణ జరిపించి పోరంబోకునుండి ఆ భూమి దాఖలాగా మార్పిండానికిగాని, మార్పిండానికి వీలులేని భూములను లీజుకు ఇప్పించడానికిగాని రెగ్యులర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎలాంటి ప్రయత్నము చేయుటలేదు. అటు అసైన్మెంట్ రెవెన్యూ ఇన్స్పెక్టరుగాని, తహశీల్దారుగాని పై గ్రామాలలో భూస్వాములు ఆక్రమించుకొన్న బంజరు భూములనుండి వారిని తొలగించి పేద దరఖాస్తుదారులకు పట్టాలు ఇప్పించడానికి ఏలాంటి కృషి చేయుటలేదు, పైగ్రామాల కరణాలు భూస్వాములు సాగుచేస్తున్న అనాధీన భూములునుచిరామికట్టాల వ్యవసాయ కొలనుబడిగాను భూమికి ఏలాంటి సంబంధం లేని ఆసాములు పేర్లను గ్రామ అడంగల్లో వ్రాస్తున్నారు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిఫార్సుమేరకు వెళ్ళి విచారించుటలేదు. ఈ అక్రమాలన్నిటిమీద తహశీల్దారు ఏలాంటి చర్యలు తీసుకొనుటలేదు. ఈ విషయాలను జిల్లా కలెక్టరు దృష్టికి మేము తెచ్చిన వెంటనే పై సమస్యలమీద తగు చర్యలు తీసుకొనవలసినదిగా పూర్వం ఉత్తర్వులు పంపినారు. కాని కలెక్టరు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయటంలేదు. వీటి అన్నింటిని బట్టి చూసినట్లైతే ఈ ఫిర్కాలోని పేద ప్రజలకు బంజరు భూమి కూడా లభ్యమవుతుందనే నమ్మకంలేదు

కాబట్టి ప్రభుత్వము వెంటనే పై పుకార్లు గర్హంగా మన్ని తగు చర్యలు తీసుకొని పేద వ్యవసాయ కార్మికులకు బంజరు భూములను వెంటనే పంపి పట్టాలు లీజులు ఇప్పించవలసినదిగా తడ ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

స్వర్ణకార సమ్మేళన్ కార్యవర్గ ఎన్నికలు

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం, డిసెంబరు 17

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపుర పట్టణ స్వర్ణకార సమ్మేళన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 8వ తేదీన జరిగింది,సభకు శ్రీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఏకగ్రీవంగా జరిగిన నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ కేశవభట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ మోర్త సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ చింతా గోపాలస్వామి, సహాయ కార్యదర్శిగా శ్రీ వెంకటరావు. కోశాధికారిగా శ్రీ సత్యనారాయణ, ఇంకా ఎనిమిదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు,

---

ఇందుకూరు పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపన

పెద్దాపురం డిసెంబరు 18

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా ఇందుకూరు పేటలో ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభింపబడింది,

రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని పంచాయితీ సమితిలో చేరిన ఈ గ్రామం ఎలాంటి ఆరోగ్య సౌకర్యానికి నోచుకోక ప్రజానీకం ఇబ్బందులు పడుతుండేవారు.

ప్రస్తుతం ఇందుకూరుపేట పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నికైన యువజన సంఘ సభ్యులు శ్రీ గారపాటి వీర్రాజు ఈ గ్రామాభ్యుదయానికి చేస్తున్న అవిరళ కృషి ఫలితంగా ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రం ప్రారంభింపబడింది.

కుటుంబ నియంత్రణ ప్రచారం

రాజమండ్రిలో

రాజమండ్రి, డిసెంబరు 18

ఈ నెల 9 వ తేదీన ఇక్కడ ప్రారంభమైన కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ప్రచారం నిన్న ముగిసింది

కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేందుకు చలన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి

రాష్ట్ర శాసనసభకు కార్మిక యాత్ర

తేదీ నిర్ణయానికై వచ్చే నెలలో కార్మిక సంఘాల సదస్సు: ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి పత్రికా గోష్ఠి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, డిసెంబరు 20

ఎ పి టి యు సి, హెచ్.యమ్.ఎస్. హెచ్ యమ్ యస్. బ్యాంకింగ్, ఇన్సూరెన్సు పరిశ్రమలకు చెందిన ఇండిపెండెంట్ ఉద్యోగుల సంఘాలు, కేంద్ర, రాష్ట్ర రంగాలలోని పారిశ్రామిక కార్మికులు, వివిధ సర్వీసుల ఉద్యోగుల సంఘాల రాష్ట్ర సదస్సు వచ్చే నెలలో జరుగుతుందని, అధిక ధరలకు నిరసనగా కార్యాచరణ విషయమై ఈ సదస్సు కార్యక్రమం నిర్ణయించుతుందని ఎ పి టి, యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు

కోర్కెల పత్రాన్ని రూపొందించి, రాష్ట్ర శాసనసభకు కార్మికుల యాత్రను జరపటానికి ఈ సదస్సు తేదీ నిర్ణయించుతుందని చెప్పారు.

కార్మిక చట్టాలను ఖాతరు చేయకుండా, కార్మికశాఖ పనిని స్తంభింప చేస్తున్న కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌పై అభిశంసన తీర్మానం తేవలసిందిగా గతవారం సమావేశమయిన ఎ. పి. టి. యు. సి కార్యవర్గం తమ పార్టీకు చెందిన శాసన సభ్యుల్ని కోరిందని అన్నారు.

పారిశ్రామిక సంబంధాలను కాపాడవలసిన కర్తవ్యాన్ని కార్మిక మంత్రి విస్మరించారని శ్రీ రెడ్డి విమర్శించారు. కార్మిక సంఘాలతో నిర్ణయాలంటే మంత్రికి గౌరవం లేకుండా పోయిందని చెప్పారు.

తహవ్వర్ బ్రూవరెజ్ ద్వారా ఒక పరిశ్రమలో ఒకే యూనియన్‌ను గుర్తించాలనే సూత్రాన్ని పరిరక్షించటంలో కార్మిక మంత్రి విఫలమైనారని చెప్పారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి ఇంకా యిలా అన్నారు:

"రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అన్నివర్గాల ప్రజలనుండి తీవ్ర నిరసన ఎదురవుతున్నది. గత రెండేండ్లలోనే ఇంత క్రితం దశాబ్దంలో పెరిగిన దానికంటే ధరలు అధికంగా పెరిగాయి. ఈ ఏడాది మరీ పెరిగాయి. మరో గమనించదగ్గ విషయం ఏమంటే ప్రభుత్వమే బియ్యం, గోధుమ, వంటనూనె, పాలు, వస్త్రాలు వగయిరా వినిమయ వస్తువుల ధరలను పెంచుతోంది. సిగరెట్లు, బీడీలన్ను, విద్యార్థుల ట్యూషన్‌ఫీజులు అధికం చేయబడినాయి.

ఫలితంగా విద్యార్థులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు

అనేక పరిశ్రమల వేజ్‌బోర్డుల పనికి సంవత్సరాలకు సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. వేతనాల పునర్వ్యవస్థీకరణకవి అవరోధంగా తయారయినాయి. ధరలు రాకెట్ స్పీడుతో పెరుగుతుంటే వీటిపని వర్ణనాతీతంగావుంది

కనీస వేతనాల చట్టంక్రింద 12 కమిటీలు పైగా వివిధ పరిశ్రమల్లో వివిధ కమిటీలు నివేదికలు యిచ్చినా, రాష్ట్ర కనీస వేతనాల సలహాబోర్డు తన తుదిసిఫారసులను ఇదివరకే చేసినా, కమిటీ సిఫారసులను అమలు జరుపుతానని కార్మికమంత్రి వాగ్దానం చేసినా, ఇంతవరకు వాటికి ముక్తి లేకుండా వుందని విమర్శించారు.

గార్కర్ కమిషన్ సిఫారసుల దృష్ట్యా కేంద్రం మూడుసార్లు తన ఉద్యోగుల డి.ఎ. పెంచింది. ఈ పెరుగుదల 19 నుంచి 40 రూపాయల వరకు ఆయా వర్గాలనుబట్టి వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సిఫారసులను అమలు జరపకుండా ఉద్దేశ్య పూర్వకంగా దాటవేస్తున్నది.

రాష్ట్ర ఉద్యోగులు, ఆర్. టి. సి కార్మికులు, పబ్లిక్‌రంగంలో కార్మికులు కేంద్రంతో సమంగా డి. ఎ. యివ్వాలని ఆందోళనను తీవ్రం చేస్తున్నారు. రాష్ట్రవ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతున్నారు.

వీటన్నిటికితోడు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతరవర్గాలు, క్రమశః పోరాటానికి ఐక్యంగా సన్నద్ధం అవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది.

ఈ ఆందోళనలను, ఉద్యమాలను సమన్వయించవలసిన అవసరం ఏర్పడి వుంది. అధిక లాభాపేక్షాపరుల్ని, దోపిడీ దారుల్ని రక్షించే కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రపోరాటం జరపటానికి అవకాశాలు అధికం అయినాయి.

కార్మికమంత్రి కార్మిక వ్యతిరేక వైఖరిని గురించి వివరిస్తూ ఆయన యిలా అన్నారు:

"వజీర్‌సుల్తాన్ టుబాకో ఫ్యాక్టరీలో మంత్రి స్వాంత అన్నిచట్టాలకు క్రమశిక్షణా నియమావళికి, పారిశ్రామిక సంబంధాల విషయంలో పాటించాల్సిన కనీస నియమాలకు విరుద్ధంగా వున్నది. శ్రీ లక్ష్మణ్ అజమాయిషీలో కార్మిక శాఖ రోజురోజుకు కార్మిక వ్యతిరేక శాఖగా తయారవుతున్నది

సింగరేణి ఆంధ్రా స్టీల్, ఆంధ్రావిద్యుత్ పరిశ్రమల కార్మికుల సమ్మెల సందర్భంలో ఒక సమావేశం జరపాలని ఆలోచనకూడా మంత్రికి లేకపోయింది. కార్మికశాఖ అసమర్థతకు ఇంతకంటే వేరే నిదర్శనం ఏమి కావాలి?

పెరుగుతున్న ఐక్యత

ఎ. పి. టి. యు. సి; హెచ్ యమ్ ఎస్

(మిగతా 2 వ కాలంలో)

రైల్వే టి. సి. ల వేతనాల పునర్నిర్ణయం

విజయవాడలో మహాసభ డిమాండ్

విజయవాడ, డిసెంబరు 20

రైల్వే టిక్కెట్ల తనిఖీ సిబ్బంది వేతనాలను పునర్నిర్ణయించాలి. ఏనాడో నిర్ణయించిన వేతనాలే ఇప్పటికీ కొనసాగడంలో న్యాయం లేదని అఖిల భారత రైల్వే మెన్స్ ఫెడరేషన్ సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్తా నేడిక్కడ స్పష్టీకరించారు.

దక్షిణ మధ్యరైల్వే టిక్కెట్టు తనిఖీ సిబ్బంది మహాసభను ఆయన ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు.

ఈ మహాసభ నేటి ఉదయం యిక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. వి. గిరి అధ్యక్షతన ప్రారంభమైంది.

శ్రీ ప్రియగుప్తా ప్రసంగిస్తూ, 1930 లో ప్రైవేటు రైల్వే కంపెనీల కాలంలోకూడ ప్రయాణపు టిక్కెట్టు పరిశీలకులను రన్నింగు సిబ్బందిగా వర్గీకరించారని, పాక్ రైల్వేలలో కూడ ప్రస్తుతం అలానే వర్గీకరించారని, కాని భారత్ రైల్వేలలో అలా వర్గీకరించకపోవడం అన్యాయమని తెలిపారు.

తక్కువ ఆదాయం వస్తున్న వీరిపై తీసుకుంటున్న క్రమశిక్షణా చర్యలన్నింటిని రద్దు చేయాలని, తగినంత తనిఖీ సిబ్బందిని నియమించాలని, ప్రయాణపు టిక్కెట్టు పరిశీలకులకు రన్నింగు గదుల సౌకర్యం కలిగించాలని ఆయన తెలిపారు.

రైల్వే పరిపాలనలోని అవకతవక విధానాల వలననే అవినీతికర పద్ధతులు నెలకొన్నాయని, వీటిని పైతరగతి నుంచి రూపుమాపాలని, అవినీతి రూపుమాపడానికి కృషిచేయడంలో యూనియన్ కూడ సిద్ధమేనని ఆయన అన్నారు.

టిక్కెట్టు తనిఖీ సిబ్బందియున్న సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు క్రమపద్ధతిలో ఆందోళన చేయాలని, ప్రతి ఒక్క రైల్వే ఉద్యోగి ట్రేడ్‌యూనియన్‌లో సభ్యుడుగా చేరి ఐక్యతను పటిష్టవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాసభ ప్రారంభానికిముందు యూనియన్ పతాకాన్ని దక్షిణ-మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య ఎగురవేశారు.

మహాసభ ప్రతినిధులకు, నాయకులకు శ్రీ డి. నాగయ్య స్వాగతం చెప్పారు.

మహాసభలో శ్రీయుతులు కె. ఎస్. ఎన్. మూర్తి, టి. కె. అనంతనారాయణ, బి. ఆర్. గోవిందరావు కె. యస్. ఆర్. శర్మ, ఎ. వి. కె. చైతన్య ప్రసంగించారు.

ఐక్యసంఘటన ఖండన

(1 వ పేజీ తరువాయి)

అనేకమంది గాయపడిన విద్యార్థులు ప్రెసిడెన్సీ ఆస్పత్రిలో పడివున్నారు.

గాయపడిన వ్యక్తులను నగరంలోని ఆస్పత్రులకు తీసుకెళ్ళగా వారికి అవసరమైన వైద్యచికిత్స ఇవ్వకుండా పంపివేయడం అన్నిటికన్నా ఆశ్చర్యకరమైన విషయం.

చట్టవ్యతిరేక ఘోష్ ప్రభుత్వం క్రూర హింసాకాండకు దిగుతూ హింసాయుత పరిస్థితులను సృష్టిస్తున్నదని అందుకు అపాలకులే పూర్తి బాధ్యత వహించవలసివుంటుందని ఐక్యసంఘటన హెచ్చరించింది. ఈ చర్యలు ప్రతి ఒక్కరిలోను కృతనిశ్చయాన్ని దృఢపరుస్తాయని, నియంతల ప్రయత్నాన్ని కూలద్రోసేందుకు ప్రజలను విజ్ఞానయుతం చేస్తాయని స్పష్టీకరించింది.

ఉత్తరప్రదేశ్ శాసనసభలో బిల్లు ప్రతులదహనం

ముఖ్యమంత్రి క్షమార్పణ

లక్నో, డిసెంబరు 20

ఉత్తరప్రదేశ్ శాసనసభలో నేడు కేంద్ర అధికారభాషా సవరణబిల్లు, రాష్ట్ర కార్మిక శాఖ బిల్లుల ప్రతులు ఇద్దరుసభ్యులచే తగులబెట్టబడినాయి.

ఆ సమయంలో, ఢిల్లీలో ఉత్తరప్రదేశ్ మంత్రులు నిషేధాజ్ఞను ధిక్కరించటం వల్ల వివాదాన్ని వ్యక్తంచేస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ చంద్రభాను గుప్త ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ జరుగుతోంది.

ఆ సమయంలో దళ్‌కు చెందిన యస్. యస్. పి. సభ్యుడు శ్రీ అశ్విని కుమార్ చతుర్వేది రాకేష్‌భాషా బిల్లుప్రతిని దహనం చేశారు.

వెంటనే ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ లేచి నిబంధనకు దళ్ సభ్యుడైన శ్రీ రాకేష్ చర్యపట్ల క్షమార్పణను చెప్పుకున్నారు. సభ గౌరవాన్ని దళ్ సభ్యులొకరు కించపరచినందుకు క్షమార్పణ చెప్పుకుంటున్నానని ఆయన అన్నారు.

బిల్లుపై లోక్‌సభ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

మారగలరని తనకు తెలుసునన్నారు.

ప్రజలపట్ల ప్రజాస్వామ్యంపట్ల తనకు పూర్తి విశ్వాసమున్నదని చెప్పుకున్నారు.

ప్రతిపక్ష సవరణకు ఆమోదం

ఏ సంస్థ అయినా చట్టవ్యతిరేకమయినదిగా ప్రకటింపదలచినపుడు ఈ బిల్లును అమలుపై ఉపయోగించే ముందుగా ఆ సంస్థను రద్దు చేసుకొనేందుకు అవకాశం ఇవ్వాలన్న ప్రతిపక్ష సవరణను సభ ఆమోదించింది.

నేటి రోజంతా ఈ బిల్లుపై చర్చ జరిగింది. ప్రతి క్లాజును ప్రతిపక్షాలు తీవ్రంగా అడ్డంకులు చెప్పాయి

"చట్టవిరుద్ధమైన చట్టం" హిరేన్ ముఖర్జీ విమర్శ

ఈ బిల్లు ఆదినుండి అంతంవరకు పెద్ద వ్యత్యాసం గలదని లోక్‌సభలోని కమ్యూనిస్టు పక్ష ఉపనాయకులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ చర్చసందర్భంగా ప్రసంగిస్తూ పేర్కొన్నారు

అప్పీలు చేసుకొనే హక్కు ఇవ్వడానికి హోంమంత్రి సిద్ధపడలేదు. ఈ బిల్లు పూర్తిగా దుష్టస్వభావం కలదని, చట్టవిరుద్ధమైనదని తమకు గట్టిగా అనుమానముందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్న సంస్థలో సభ్యుడన్న కారణంతో ఏ ఒక్క అమాయిక వ్యక్తి శిక్షింపబడరాదనీ శ్రీ ఇంద్రజిత్ గుప్తా (కమ్యూ) డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను శ్రీ నంబియార్ (మార్క్సిస్టు) బలపరిచారు.

శ్రీ తెన్నేటి విమర్శ

ఈ బిల్లును శాసన బద్ధం చేయడానికి ఏర్పడ్డ ప్రమాదకర మయిన పరిస్థితులేమిటో హోంమంత్రి వివరించలేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండి) అన్నారు.

బ్యాంకులపై సామాజిక అజమాయిషీ బిల్లు

లోక్‌సభలో ఉప ప్రధానిచే ప్రవేశపెట్టబడే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 20

బ్యాంకులపై సామాజిక అజమాయిషీకి చట్టరూపం ఇచ్చే బిల్లును లోక్‌సభలో ఉప ప్రధాని శ్రీ మొరార్జీ శుక్రవారంనాడు ప్రవేశపెట్టగలరని తెలుస్తోంది. బీమా కంపెనీలను సామాజిక అజమాయిషీ క్రిందకు తెచ్చేందుకై, ప్రభుత్వ పరిశీలన విషయంపై ఆయన అదేరోజున ఒక ప్రకటన చేస్తారు.

హైదరాబాద్ లో

13 రోజులుగా అధిక ధరల వ్యతిరేక సత్యాగ్రహం

మరో 13 మంది అరెస్టు

హైదరాబాదు, డిసెంబరు 20

పాతబస్తీలో దూద్‌బౌలి ప్రాంతంలో వున్న రేషన్ షాపు యెదుట నేడు పికెటింగ్ చేస్తున్న 8 మంది కమ్యూనిస్టుపార్టీ వలంటీర్లను నేడు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఒక మహిళా వలంటీరు కూడా వున్నది.

అధిక ధరలకు, బస్సురేట్ల హెచ్చింపుకు నిరసనగా గత 13 రోజులుగా అఖిలపక్ష కార్యాచరణ సమితి తరపున యీ సత్యాగ్రహోద్యమం సాగుతున్న విషయం పాఠకులెరిగినదే.

అరెస్టు అయినవారిలో ఆర్. బాబూరావు బి. నరసింహారావు హైదర్‌ఖాన్ వి. వెంకన్న, వీరస్వామి, మహావీర్ శ్రీమతి పద్మావతి వున్నారు

మరో 5 గురు మజ్లిస్ వాలంటీర్ల అరెస్టు

మాదన్నపేటలో దుకాణంవద్ద పికెటింగ్ జరుపుతున్న 5 గురు మజ్లిస్ వాలంటీర్లను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

బంగ్లా కాంగ్రెస్‌కు డిప్యూటీ స్పీకర్ రాజీనామా

కేవలం సూత్రప్రాయమైనదని ప్రకటన

కలకత్తా, డిసెంబరు 19

బంగ్లా కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన డిప్యూటీ స్పీకర్ శ్రీ హరిదాస్ మిత్రా ఈరోజు పత్రికలవారితో మాట్లాడుతూ తన రాజీనామాకు రాష్ట్ర రాజకీయ పరిణామాలకు సంబంధం లేదని అన్నారు.

సభకు అధ్యక్షత వహించే వ్యక్తి ఒక పార్టీ వ్యక్తిగా వుండటం మంచిదికాదని భావించి తాను రాజీనామా చేశానని అన్నారు.

బంగ్లా కాంగ్రెస్ నాయకత్వంతో తనకి ఎటువంటి అభిప్రాయభేదాలు లేవని అన్నారు.

మైసూరులో:

3 వేల ఇంజనీర్ల నిరుద్యోగం:

శాసనసభలో విద్యామంత్రి వెల్లడి

బెంగుళూరు, డిసెంబరు 19

సుమారు 3000 మంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు మైసూరులో ఎట్టి ఉద్యోగాలులేకుండా నిరుద్యోగులుగా వున్నట్లు మైసూరు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ కె. వి. శంకరగౌడ్ నేడు బయటపెట్టారు.

ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులవుతున్న ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లలో 10 శాతం మందికి మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు యివ్వబడుతున్నాయనీ, మిగతా వారంతా యితర ఉద్యోగాలు చూసుకోవలసి వస్తోందనీ అన్నారు.

రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగు కళాశాలలనుండి ప్రతి సంవత్సరం సుమారు 1000 మంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు ఉత్తీర్ణులై బయటకు వస్తున్నారని ప్రొఫెసర్ ఎస్. శ్రీకంఠయ్యకు మంత్రి చెప్పారు.

నాడియా జిల్లాలో ఉగ్రవాద కమ్యూనిస్టు అరెస్టు

కలకత్తా, డిసెంబరు 20

మార్క్సిస్టుపార్టీలోని ఉగ్రవాద వర్గానికి చెందిన శ్రీ అజయ్ భట్టాచార్యను, మరో 6 గురు వ్యక్తుల్ని నాదియాజిల్లాలో పోలీసులు శాంతి పూర్వక నిన్న అరెస్టు చేశారు.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈనెల 22 23 తేదీలలో కొల్లూరులో జరుగుతుంది. మహాసభలో జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, బి. కృష్ణానందం పాల్గొంటారు. రాత్రి బహిరంగసభ, వైజ్ఞానిక కార్యక్రమాలుంటాయి.

సభ్యులందరూ తప్పనిసరిగా సకాలంలో హాజరు కావాలని కార్యదర్శి శ్రీ లోకం వెంకటేశ్వరరావు కోరుతున్నారు. ప్రతినిధి రుసుం రు. 1 మాత్రమే.

• • •

నూజివీడుధర్మ అప్పారాయకళాశాలలో ఈనెల 23 వ తేదీ సాయంత్రం తెలుగు నాటిక వికాసం కృతి ఆవిష్కరణోత్సవం జరుగుతుంది. శ్రీయుతులు వి.రోజా మాధవరావు, ఎ. వి. బి రాజా, పసల సూర్యచంద్రరావు ప్రభృతులు పాల్గొంటారు.

బెంగాల్ స్పీకర్‌ను తొలగించేందుకు కేంద్రం యత్నిస్తున్నమాట నిజంకాదా?

లోక్‌సభలో ప్రశ్నలకు హోంమంత్రి చావన్ మౌనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

పశ్చిమ బెంగాల్ స్పీకర్‌ను తొలగించే యత్నం చేస్తున్న మాట నిజం కాదా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నేడు లోక్‌సభలో హోంమంత్రి ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలనుదాటవేశారు.

ఈ విషయం గురించి అటార్నీ జనరల్ సలహా అడిగారా? రాజ్యాంగచట్టం 356 నిబంధనక్రింద స్పీకర్‌ను తొలగించవచ్చా? శాసనసభను రద్దు చేయకుండా దానిని సస్పెండు చేయవచ్చా అని కమ్యూనిస్టుపక్ష సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా శ్రీ చావన్‌ను ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలు వేటికీ జవాబివ్వకుండా, ప్రశ్నలకు నోటీసు కావాలని మాత్రంచెప్పేసి

(మిగతా 2 వ పేజీలో)

కలకత్తాలో పోలీసు జులుం

(1 వ పేజీ తరువాయి)

ప్రెస్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అమియతరఫ్‌దర్ నేటిరాత్రి ప్రకటన చేశారు.

బెంగాల్ కమ్యూనిస్టు సమితి ఖండన

నేడు కలకత్తాలో పత్రికా విలేకరులను, ఫోటోగ్రాఫర్లను పోలీసులు పాశవికంగా బాదిన ఘటన చట్ట వ్యతిరేకమైన ఘోష్ ప్రభుత్వం సాగిస్తున్న పోలీసు దమనకాండకు మరొక నిదర్శనమని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితినేడొక ప్రకటనలో నిరసించింది.

ఐక్య సంఘటన నిర్వహిస్తున్న ఈ ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పైశాచిక కృత్యాలకు తగు జవాబివ్వాలని సమితి ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రీయ సంగ్రామ సమితి ఖండన

గుర్తింపు కార్డులున్నప్పటికీ పాత్రికేయులపై జరిపిన పాశవికదాడి ఉద్దేశపూర్వకంగా జరిపిందేనని రాష్ట్రీయసంగ్రామ సమితి సంయుక్త కన్వీనర్లు శ్రీయుతులు జతిన్ చక్రవర్తి, యం. ఎస్. సి: మనోరంజన రాయ్‌లు ఖండించారు.

ప్రభుత్వ కార్యదర్శి వద్దకు పాత్రికేయుల రాయబారం

శాసనోల్లంఘనోద్యమం సందర్భంగా నేడు ఎస్ప్లనేడ్‌లో పాత్రికేయులపై పోలీసులు జరిపిన దాడినిగురించి పాత్రికేయుల ప్రతినిధివర్గ మొకటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని ఫిర్యాదు చేశారు.

ఈ ప్రతినిధి వర్గంలో 60 మంది పాత్రికేయులున్నారు.

పాత్రికేయులవద్ద గుర్తింపు కార్డులున్నప్పటికీ యూనిఫారంలోవున్న పోలీసులు లేనిపోలీసులు కూడా కొట్టారని వారు తెలిపారు. కొన్ని కెమెరాలను ఎత్తుకెళ్ళారని ఫిర్యాదు చేశారు.

కలకత్తాలో ప్రశాంతత

సాయంత్రం 5 గంటల అనంతరం పరిస్థితి మామూలుగానే వున్నదని ఎస్ప్లనేడ్ మార్గం గుండా రవాణా అన్ని బస్సులు ట్రాంలు ప్రయాణం ప్రారంభించాయని పోలీసు కమిషనర్ తెలిపారు.

మాల్దాలో కర్ఫ్యూ

శాసనోల్లంఘనోద్యమం సందర్భంగా నేడు మాల్దా పట్టణంలో 12 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

మాల్దాలో విద్యార్థి ప్రదర్శనలపై లాఠీ చార్జీ జరిపారు. బాష్పవాయువు ప్రయోగించారు, 80 మందిని అరెస్టు చేశారు.

త్రైపాక్షిక సమావేశం బహిష్కరణ

కలకత్తా, డిసెంబరు 19

డిసెంబరు 21వ తేదీన కార్మికమంత్రి ఏర్పాటు చేసే త్రైపాక్షిక సమావేశానికి హాజరు కారాదనే నిర్ణయానికే తాము కట్టుబడి వుంటున్నామని బెంగాల్ రాష్ట్రీయ సంగ్రామ సమితిలో భాగస్వాములయిన వామపక్ష కార్మిక సంఘాలు ఈ రోజు పునరుద్ఘాటించాయి.

శంకరి నియోజకవర్గం ఉపఎన్నికలు పూర్తి

సేలం, డిసెంబరు 20

డి. యం. కె. సభ్యులు శ్రీ నల్లముత్తు మృతి మూలంగా శంకరి రిజర్వుడు నియోజక వర్గానికి నేడు జరిగిన ఉప ఎన్నికలో 60 శాతం ఓటర్లు ఓటు వేశారు.

రాజ్యసభలో ప్రధాని విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

చెప్పుకొనటానికొక సాధనం. కానిదానితో ఒక దేశాన్ని ప్రజలు చీల్చటానికి అనుమతించినట్లయితే భాషయొక్క ఆశయమే దెబ్బతింటుంది, అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం.సి. సెతల్వాడ్ ప్రసంగిస్తూ మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామన్నమాట మర్చిపోరాదు భాషవంటి సున్నితమైన వ్యక్తిపరమైన సమస్యపై సమిష్టిగా ముందుకు నడవాలి, అన్నారు.

కేంద్ర మాజీ విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపాదింపబడిన సవరణ ప్రకారం కేంద్ర సర్వీసుల్లో ఉద్యోగాలకు ఎన్నికయ్యే అభ్యర్థులకు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పరిజ్ఞానం ఉండాలన్న నిర్బంధం. పరిపాలనలో తీవ్రపరిణామాలు కలిగేటట్లు చేస్తుందని హెచ్చరించారు. శ్రీయుతులు సెతల్వాడ్, చాగ్లా ఇరువురూ మొత్తంపై బిల్లును సమర్థించారు.

బిల్లుపై చర్చ ప్రారంభించబడేముందు శ్రీయుతులు వి. ఎమ్. చోర్డియా (జనసంఘ్), మహావీర త్యాగి (కాం)లు ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని సవరణను ప్రతిపాదించారు.

శ్రీయుతులు రాజ్‌నారాయణ్ (ఎస్. ఎస్. పి.) శుక్లాలు ఈ బిల్లుపై సాధారణ చర్చ కనీసం ఒక వారంపాటు ఉండాలని, ప్రసంగాలపై ఎట్టి కాలపరిమితి వుండరాదని డిమాండ్ చేశారు.

అధికార తీర్మానంపై బిల్లుతోబాటు 38 సవరణలు ప్రతిపాదింపబడినవి.

భూపేష్‌గుప్తా ప్రశ్నకు ప్రధాని బెంగాలీ సమాధానం

శాంతినికేతన్‌లో దేశంలోని వివిధభాగాల విద్యార్థులు రెండుమూడుభాషలలో ఎలా మాటాడుకుంటూ వుంటారో తన అనుభవాన్ని గూర్చి ప్రధాని చెపుతుండగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా "మీరు బెంగాలీలో మాట్లాడగలరా" అని నవ్వుతూప్రశ్నించారు.

అందుకు సమాధానంగా ప్రధాని "అమి ఏకటూ ఏకటూ బోలతే పారి కింటూ ఇఖానె బోల్బోనా" అన్నారు. అంటే "నేను కొంచెం కొంచెం మాట్లాడగలను కాని ఇక్కడ మాటాడను" అని దానికి అర్థం. (యు ఎన్. ఐ)

బంగారు ధరలు

విజయవాడ, డిసెంబరు 20

నేటి మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ బులియన్ మార్కెట్ ధరలు యీ విధంగా వున్నాయి:

బంగారం :	రు. పై.
10 గ్రాII (24 క్యారెట్స్)	164.00
8 గ్రాII సావరన్ (22 క్యాII)	137.00
వెండి :	
1 కిలో	535 00
10 గ్రాII (చిల్లరగా)	5.50

ఉక్కుతో చేసిన మడత కుర్చీలు, బల్లలు మున్నగు సామాగ్రి

CROMELITE MANUFACTURING

ఇచ్చే హామీ
- మేలిరకం ముడిపదార్థాలు.
- నిపుణుల పనితనం.
- బహు గట్టి, మన్నిక ఎక్కువ
- తుప్పు పట్టకుండా బాండ్ రైజ్‌డ్ చేయబడింది.
- అందమైన రంగుపూత.
- అన్నింటికి మించి తక్కువ ధర



ఉత్పత్తిదారులు:
క్రోమలైట్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా

శ్రీ రామా కార్పొరేషన్
కోటగుమ్మం, రాజమండ్రి
బ్రాంచీలు: విజయవాడ, హైదరాబాద్

GIFT

12-sheet multi-coloured calendar 1968. 2 Year and 3 Year subscribers will receive, in addition, calendar for 1969 and 1969, 1970 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

Periodical	Subscription	
SOVIET UNION ILLUSTRATED MONTHLY	1 - Year	7.00
	2 - Year	11.00
	3 - Year	14.00
SOVIET WOMAN MONTHLY MAGAZINE	1 - Year	5.00
	2 - Year	7.00
	3 - Year	10.00
Moscow NEWS WEEKLY NEWS MAGAZINE	1 - Year	4.50
	2 - Year	7.00
	3 - Year	9.00
Sports USSR SPORTS MONTHLY	1 - Year	4.00
	2 - Year	6.00
	3 - Year	8.00
soviet Film SCREEN MONTHLY	1 - Year	8.00
	2 - Year	12.00
	3 - Year	16.00
Culture and LIFE CULTURAL MONTHLY	1 - Year	7.00
	2 - Year	11.00
	3 - Year	14.00
INTERNATIONAL AFFAIRS FOREIGN AFFAIRS MONTHLY	1 - Year	7.00
	2 - Year	11.00
	3 - Year	14.00
SOVIET LITERATURE LITERARY MONTHLY	1 - Year	7.00
	2 - Year	11.00
	3 - Year	14.00
New TIMES POLITICAL WEEKLY	1- Year	6-00
	2- Year	9-00
	3- Year	12-00

Subscription Campaign

COMPETITION 1968

	GIFT
Collectors upto 50 subscribers	A Diary for 1968
Collectors of 51 to 100 subscribers	Russian Wooden Doll
Collectors of 101 to 250 subscribers	Alarm Clock
Collectors of 251 to 500 subscribers	Electric Shaver
Collectors of 501 to 1000 subscribers	Wrist Watch
Collectors of 1001 to 2000 subscribers	Camera
Collectors of above 2000 subscribers	Transistor Radio

All the above collectors will receive, in addition, a Diary for 1968.

A JOURNEY THROUGH SOVIET UNION

SUBSCRIBE NOW

ADMARK

Authorised Agents:

Visalaandhra Publishing House
ELURU ROAD CENTRE : : VIJAYAWADA - 2

Visalaandhra Book House
SULTAN BAZAR : : HYDERABAD

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపు ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.

హుస్సేన్ స్మారక బాడ్మింటన్ పోటీలు

విన్నర్స్‌గా చీరాల జట్టు

విజయవాడ, డిసెంబరు 19

నేటికి 6 రోజులుగా జరుగుతున్న కాశిం హుస్సేన్ 4 వ స్మారక బాల్ బాడ్మింటన్ పోటీల్లో చీరాల ఆర్.టి.సి. టీము విన్నర్స్‌గా వచ్చింది.

విజయవాడ గోడ్‌టౌన్ పోస్టు ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యాన ఈ పోటీలు జరిగాయి.

రన్నర్స్‌గా హైదరాబాద్ సెంట్రల్ వర్క్ షాపు టీము వచ్చింది.

చీరాల టీములో శ్రీయుతులు మహ్మద్ గఫార్‌ఖాన్ (కెప్టెన్) యస్. ఏ. అర్షద్, మహమ్మద్ భాషా, జి. వీరయ్య, వి. సుబ్బారావు ఆడారు. రన్నర్సుగా నెగ్గిన టీములో శ్రీయుతులు బషీర్ అహ్మద్ (కెప్టెన్) మహ్మద్ ఇబ్రహీం, శంకర్, జమాలుద్దీన్, భాస్కర్ ఆడారు.

పోటీలు ముగిసిన సందర్భంగా ఈరోజు సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు కృష్ణాజిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు.

బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు కమిటీ అధ్యక్షుడు శ్రీ [illegible] గోపాల్ స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ షేక్ జమాలుద్దీన్ కార్యదర్శి నివేదిక చదివారు.

తదనంతరం నిర్వహించబడిన లక్కీ [illegible] ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు శ్రీయుతులు వి. రంగారావు, జి. రామారావు, [illegible] లభించాయి.

ఈ కార్యక్రమం అనంతరం పోటీలలో నెగ్గినవారికి శ్రీమతి [illegible] బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ జమాలుద్దీన్ వందన సమర్పణతో సభ ముగిసింది. (వి. వి.)

జనవరి 10 నుండి మద్రాసులో విఠల్ ట్రోఫీ పోటీలు

మద్రాసు, డిసెంబర్ 20

23 వ భారత జాతీయ క్రీడాపోటీల సందర్భంగా మద్రాసులో ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్వర్యాన విఠల్ ట్రోఫీ ఎగ్జిబిషన్ సోకర్ టోర్నమెంట్లు జరుగుతాయి.

లీగ్ - కమ్ - నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలు జరుగుతాయి.

బొంబాయి, ఆంధ్ర మైసూరు, కలకత్తా మద్రాసు, కేరళ జట్లు, రోలింగ్ టీము పాల్గొంటాయి.


ముగ్గురు దర్శకుల మహోత్తర సృష్టి!
4 వ వారం
సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్
SAP SUBHASHINI ART PICTURES
ఆడపడుచు
స్క్రీన్‌ప్లే: యల్.వి.ప్రసాద్ మాటలు: ప్రత్యగాత్మ
సంగీతం: టి.చలపతిరావు
నిర్వహణ: ఎ.పూర్ణచంద్రరావు
నిర్మాత - దర్శకుడు
కె.హేమాంబరధరరావు
పూర్ణా రిలీజ్
NAVRANG


జనవరి 4 విడుదల!
SVB శ్రీ విజయభట్ మూవీస్
సుఖదుఃఖాలు
దర్శకత్వం
ఐ.యన్.మూర్తి
నిర్మాతలు
పి.ఏకామ్రేశ్వరరావు
యన్.యన్.భట్
మాటలు: పాలగుమ్మి పద్మరాజు
సంగీతం: కోదండపాణి
ఛాయ: M.కన్నప్ప డాన్సు: K.S.రెడ్డి
కూర్పు: N.S.ప్రకాశం. నిర్వహణ: K.రాఘవ
కో ప్రొడ్యూసర్: Dr. H.P. సుందర్
ఆంధ్రప్రదేశ్: ఈస్టిండియా రిలీజ్. మైసూర్: వెంకటేశ్వరా మూవీస్
MOULIS



విజయవాడ - వినోదా, శ్రీ సరస్వతి | విశాఖపట్టణం - పూర్ణా, వెంకటేశ్వర | [illegible] | ఒంగోలు - శ్రీ జయలక్ష్మి | చీరాల - కాంతి | తెనాలి - అలంకార్ | గుంటూరు - శ్రీకృష్ణ | [illegible] - శ్రీ వెంకటేశ్వర | ఏలూరు - శ్రీరామా | శ్రీకాకుళం - ఎస్. ఆర్. కె. పాండురంగ
తణుకు - రాయల్ | తాడేపల్లిగూడెం - ప్రసాద్ | అమలాపురం - [illegible] | [illegible] - శ్రీకృష్ణ | కాకినాడ - పారిన్ | విజయనగరం - [illegible] | [illegible] | [illegible] - అలంకార్ | తిరుపతి - వి. ఎస్. మహల్
[illegible] | బళ్ళారి - మురారి | [illegible] | చిత్తూరు - [illegible], హైదరాబాద్ - [illegible], అప్సర | సికింద్రాబాద్ - [illegible] | [illegible] | [illegible] | ఖమ్మంమెట్టు - సుందర్, త్వరలో : నంద్యాల - రాక్